ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -212 పేజీలు - 08 వెల - 04/- శనివారం 31 మే 2025

# సంపద సృష్టితోనే సంక్షేమ పథకాలు సాధ్యం

## : సీఐఐ సదస్సులో చంద్రబాబు

- సంపద సృష్టిలో పారిశ్రామికవేత్తలే కీలకం
- ఏపీలో పెట్టుబడులకు వారు ముందుకు రావాలి
- పీవీ దార్శనికతతోనే ఆర్థిక సంస్కరణల ఫలాలు
- ఇంటర్‌నెట్‌తో మొదలు అనేక విప్లవాలు రాక
- అమరావతిలో తొలి క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు
- సిఐఐ సదస్సులో సిఎం చంద్రబాబు కీలక ఉపన్యాసం







**న్యూఢిల్లీమే30 ఆంధ్ర ప్రగతి:** సంపద సృష్టి జరగకపోతే సంక్షేమ కార్యక్రమాలు చేపట్టలేమని.. సంపద సృష్టి పారిశ్రామికవేత్తల ద్వారానే సాధ్యమవుతుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. సంపద సృష్టిలో ఏపీకి పారిశ్రామిక వేత్తలు సహకరించాలని కోరారు. పీవీ నరసింహారావు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు దేశగతిని మార్చేశాయన్నారు. 1990లో ఇంటర్‌నెట్ విప్లవం వచ్చిందని, దాన్ని ముందుగా అందుకున్న వాళ్లలో తానూ ఒకడినని పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్‌కు జనాభా అనుకూలత ఉందన్న చంద్రబాబు.. డెమోగ్రాఫిక్ డివిడెండ్‌ను భారత్ సరిగ్గా ఉపయోగించుకోవాలన్నారు. దిల్లీలో జరిగిన సీఐఐ వార్షిక సమ్మేళనంలో

ఆయన పాల్గొని ప్రభుత్వ విధానాలు, ఏపీలో అభివృద్ధి, పెట్టబడుల అవకాశాలను వివరించారు. గతంలో ఉమ్మడి ఏపీ సీఎంగా ఉన్నప్పుడు వరుసగా 7-8 ఏళ్లు సీఐఐ సదస్సులు నిర్వహించాం. మొదటి నుంచి పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ వచ్చానని చంద్రబాబు వివరించారు. మిగతాది 2లో...

# బ్రహ్మోస్‌తో పాక్‌కు నిద్రలేని రాత్రులు



- వందల మైళ్లు చొరబడి ఉగ్రస్థావరాలపై దాడి
- స్వదేశీ తయారీ ఆయుధాలతోనే బుద్ధి చెప్పాం
- మన సాయుధ సంపత్తి సత్తాను గుర్తించిన ప్రపంచం
- ఆపరేషన్ సిందూర్ ముగియలేదు
- కాన్పూర్ సభలో ప్రధాని మోడీ ప్రసంగం

**కాన్పూర్,,మే30 ఆంధ్ర ప్రగతి:** ఆపరేషన్ సిందూర్ సమయంలో స్వదేశీ ఆయుధ శక్తికి యావత్ ప్రపంచం కళ్లారా చూసిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. పాక్ భూభాగంలోని ఉగ్ర స్థావరాలను మన క్షిపణి వ్యవస్థలు ధ్వంసం చేశాయన్నారు. బ్రహ్మోస్ క్షిపణులు.. శత్రువులకు నిద్రలేని రాత్రులు మిగిల్చాయని అన్నారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా బ్రహ్మోస్ క్షిపణులు మన దేశ శత్రువులకు నిద్ర లేకుండా చేశాయని ప్రధాని మోడీ అన్నారు. మిగతాది 2లో...

# గిరిజన గ్రామానికి రాచబాట

**ఇచ్చిన హామీ మేరకు రహదారి నిర్మాణం**
**వెల్లడించిన డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్**



**అమరావతిమే30 ఆంధ్ర ప్రగతి:** ఆంధ్రప్రదేశ్‌లో గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుపడి ఉందని ఆంధప్రదేశ్ డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఈ మేరకు అల్లూరి జిల్లా లక్కవరం నుంచి చీడిగొంద వరకూ రహదారిని నిర్మించినట్లు పవన్ తెలిపారు. సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా మిగతాది 2లో...



# 'వెన్నుపోటు దినం'

## కార్యక్రమం... పోస్టర్ ను ఆవిష్కరించిన వైసీపీ

- ఏడాది పాలనలో చంద్రబాబు ప్రభుత్వం ప్రజలను వెన్నుపోటు పొడిచిందన్న సజ్జల
- జూన్ 4న 'వెన్నుపోటు దినం' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వెల్లడి
- అన్ని నియోజకవర్గాల్లో ర్యాలీలు నిర్వహిస్తామన్న సజ్జల

**అమరావతి,మే30 ఆంధ్ర ప్రగతి:**
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్నా, ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా సంపూర్ణంగా అమలు చేయకుండా ప్రజలను వెన్నుపోటు పొడిచిందని వైసీపీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. చంద్రబాబు ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ జూన్ 4వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా మిగతాది 2లో...

# నాలుగేళ్ల కనిష్ఠానికి జీడీపీ వృద్ధి రేటు...

- కానీ చైనాతో పోలిస్తే మెరుగు!!
- 2024-25 ఆర్థిక సంవత్సరానికి దేశ జీడీపీ వృద్ధి 6.5 శాతంగా నమోదు
- అంతకుముందు 2023-24 ఆర్థిక సంవత్సరంలో 9.2 శాతం వృద్ధి రేటు
- 2024-25 చివరి త్రైమాసికంలో (జనవరి-మార్చి) వృద్ధి రేటు 7.4 శాతం
- చైనా తొలి త్రైమాసికంలో 5.4 శాతం వృద్ధి



2లో

# కాళేశ్వరం ప్రపంచ అద్భుతాల్లో ఒకటి



- బిఆర్ఎస్ హయాంలో రూ. 3.5 లక్షల కోట్ల పెట్టుబడులు
- లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు
- తొమ్మిదేళ్ల తెలంగాణ విజయంపై కెటిఆర్


# ప్రపంచ సుందరి ఎవరో ?

- నేడే మిస్ వరల్డ్ 2025 గ్రాండ్ ఫైనల్
- హైదరాబాద్ హైటెక్స్‌లో భారీ ఏర్పాట్లు
- 150 దేశాల్లో పోటీల లైవ్ టెలికాస్ట్
- మిస్ వరల్డ్ విజేతకు రూ.8.5 కోట్ల ప్రైజ్‌మనీ
- హాజరు కానున్న సిఎం రేవంత్,
- గ్రాండ్ ఫినాలేకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు



**హైదరాబాద్:,మే30 ఆంధ్ర ప్రగతి:** హైదరాబాద్ వేదికగా జరుగుతున్న 72వ మిస్ వరల్డ్ 2025 పోటీలు కీలక దశకు చేరుకున్నాయి. ఈ నెల 31 శనివారం సాయంత్రం ఆరున్నర గంటల నుంచి మిస్ వరల్డ్ గ్రాండ్ ఫైనల్ వేడుక హైటెక్స్‌లో నిర్వహించేందుకు అటు మిస్ వరల్డ్ నిర్వాహకులు, మిగతాది 2లో...

# పోలవరం బ్యాక్ వాటర్‌పై జాయింట్ సర్వే



**హైదరాబాద్: మే30 ఆంధ్ర ప్రగతి:**
ఏపిలోని పోలవరం ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ వల్ల తెలంగాణలోని ఆరు వాగుల పరిధిలో ఎదురయ్యే సమస్యలపై సమగ్ర అధ్యయనం చేయాలని కేంద్ర జలసంఘం (సిడబ్ల్యూసి) సానుకూలంగా స్పం దించింది. పోలవరంపై తెలంగాణ ప్రభుత్వం లేవనెత్తుతున్న అభ్యంతరాలమిగతాది 2లో...

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రభ
తెలుగు దినపత్రిక



# గిరిజన గ్రామానికి రాచబాట

(మొదటి పేజి తరువాయి)

రోడ్డు నిర్మాణానికి సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. ఎన్నికల హామీ మేరకు లక్కవరం నుంచి చీడిగొండ వరకూ రూ.87.19 లక్షల వ్యయంతో 1.01కి.మీ. రహదారిని నిర్మించినట్లు పవన్ పేర్కొన్నారు. గిరిజన గ్రామాలు, ఃఎ ప్రాంతాలకు రహదారులు నిర్మించాలనే ఉద్దేశ్యంతో కేంద్రం చేపట్టిన ఃఓఆకఃఆక పథకంలో భాగంగా ఈ రహదారిని నిర్మించినట్లు- తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణం ద్వారా దాదాపు 183 మంది గిరిజనులకు రహదారి సమస్య పరిష్కారం అయ్యిందని పవన్ వెల్లడించారు.మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా గిరిజన ప్రాంతాలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తోందని పవన్ చెప్పారు. అందులో భాగంగా రూ.1000 కోట్ల నిధులతో అడవి తల్లి బాట కార్యక్రమం చేపట్టి మౌలిక సదుపాయాలు కల్పిస్తూ గిరిజనులను అభివృద్ధికి చేరువ చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు.

# కాళేశ్వరం ప్రపంచ అద్భుతాల్లో ఒకటి

**బిఆర్ఎస్ హయాంలో రూ. 3.5 లక్షల కోట్ల పెట్టుబడులు**

**లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు**

**తొమ్మిదేళ్ల తెలంగాణ విజయంపై కెటిఆర్ ప్రసంగం**

హైదరాబాద్,,**మే30 ఆంధ్ర ప్రగతి:** తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో.. పదేండ్లలో 8 వేలకు పైగా అనుమతులు, రూ. 3.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. దీంతో లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు వచ్చాయని కేటీఆర్ పేర్కొన్నారు.

లండన్‌లో జరుగుతున్న బ్రిడ్జ్ ఇండియా వీక్ 2025 సదస్సులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని ప్రధాన ఉపన్యాసం ఇచ్చారు. సదస్సులో.. 'స్థిరమైన వృద్ధితో ప్రపంచ ఆర్థిక రంగాన్ని నడిపించడం లో తెలంగాణ ఎందుకు ముఖ్య' అనే అంశంపై కేటీఆర్ ప్రధాన ఉపన్యాసం ఇచ్చారు.ఈ సదస్సులో వివిధ దేశాల రాజకీయ నాయకులు, ప్రభావశీల వ్యక్తులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో 9 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి కేంద్రంగా సాగిన పాలన, ఆలోచనలు అద్భుత ఆవిష్కరణలుగా మారిన విధానంతో పాటు- తెలంగాణ విజయ ప్రస్థానాన్ని కేటీఆర్ తన ప్రధానోపనాస్యంలో వివరించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచిందని కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్‌లో టాప్ 5 మల్టీనేషనల్ కంపెనీల అతిపెద్ద క్యాంపస్‌లు నెలకొల్పాయి. టీఎస్ ఐపాస్‌తో సెల్ఫ్ సర్టిఫికేషన్ విధానం

ప్రవేశపెట్టాం. కేసీఆర్ తీసుకొచ్చిన టీ-ఎస్ ఐపాస్‌తో పెట్టు-బడులను భారీగా ఆకర్షించింది. దేశంలోని ఏ రాష్ట్రంలోనూ ఇలాంటి విప్లవాత్మక విధానం లేదు. పదేండ్లలో 8 వేలకు పైగా అనుమతులు, రూ. 3.5 లక్షల కోట్ల పెట్టు-బడులు వచ్చాయి. తెలంగాణకు ఐటీ- కంపెనీలు తీసుకువచ్చి 10 లక్షల మంది స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాము. మినిమమ్ గవర్నమెంట్.. మ్యాగ్జిమమ్ గవర్నెన్స్ మా విధానం. తెలంగాణలో పెట్టు-బడులు పెట్టండి. తెలంగాణలో ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు అందించామని కేటీఆర్ గుర్తు చేశారు.దృఢ నాయకత్వం, ప్రజల జీవితాలను మార్చాలన్న చిత్తశుద్ధి ఉంటే అద్భుతమైన ప్రగతి సాధ్యమని తెలంగాణ రాష్ట్రం నిరూపించిందని అన్నారు. తొమ్మిదేళ్ల భారాస పాలనలో తెలంగాణ సాధించిన విజయాలు దేశానికే కాదు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. సంపద సృష్టించడంతో పాటు- సమాజంలోని అట్టడుగు వర్గాలకు సమానంగా పంచడమే తమ హయాంలో తెలంగాణను దేశంలోనే ప్రత్యేకంగా నిలిపిందని వివరించారు. భారాస హయాంలో అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో విప్లవాత్మక పంథాను అనుసరించి వివిధ రంగాల్లో తీసుకొచ్చిన మార్పులు, విధానాలపై తన అనుభవాలు, ఆలోచనలను పంచుకున్నారు. కేసీఆర్ నాయకత్వంలోని భారాస ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి మధ్య అద్భుత సమతుల్యత సాధించిందన్నారు. తమ హయాంలో పాలనను ప్రజలకు చేరువ చేయడంతో పాటు- ప్రభుత్వ జోక్యాన్ని తగ్గించి వ్యక్తుల కంటే విధానాలకే ప్రాధాన్యత ఇచ్చామన్నారు. విప్లవాత్మక మార్పులను ఆహ్వానించడంతో పాటు- నిర్ణయాధికారాన్ని వికేంద్రీకరించడమే తెలంగాణను మిగతా రాష్ట్రాల కంటే ప్రత్యేకంగా మార్చిందని తెలిపారు. ఇంజనీరింగ్ అద్భుతంగా చెప్పుకొనే చైనాలోని త్రీ గోర్జెస్ డ్యామ్‌కు సరిసమానమైన ప్రాజెక్టు తెలంగాణలోని కాళేశ్వరం అని వివరించారు. ప్రతి సీజన్‌కు 45 లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తున్నామని... అన్ని రకాల అనుమతులను తీసుకొని, నిర్వాసితులకు సరైన పరిహారం ఇచ్చి కేవలం మూడేళ్లలోనే ప్రాజెక్టును పూర్తి చేసి దేశం మొత్తం నివ్వెరపోయేలా చేశామని పేర్కొన్నారు. కేసీఆర్ నేతృత్వంలో దేశంలోనే తొలిసారి కోటి ఇళ్లకు మిషన్ భగీరథతో సురక్షిత మంచినీటిని అందించినట్లు- వివరించారు.

# నాలుగేళ్ల కనిష్ఠానికి జీడీపీ వృద్ధి రేటు...

అమరావతి,**మే30 ఆంధ్ర ప్రగతి:**

భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి వేగం కొంత మందగించింది. శుక్రవారం విడుదలైన అధికారిక గణాంకాల ప్రకారం, 2024-25 పూర్తి ఆర్థిక సంవత్సరానికి స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ) వృద్ధి రేటు 6.5 శాతంగా నమోదైంది. అంతకుముందు ఆర్థిక సంవత్సరమైన 2023-24లో నమోదైన 9.2 శాతం వృద్ధితో పోలిస్తే ఇది గణనీయమైన తగ్గుదల అని జాతీయ గణాంక కార్యాలయం (ఎన్ఎస్ఓ) వెల్లడించింది.2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను జీడీపీ వృద్ధి 6.5 శాతంగా ఉండవచ్చని ఎన్ఎస్ఓ తన రెండో ముందస్తు అంచనాల్లో పేర్కొంది. ప్రస్తుతం విడుదలైన గణాంకాలు ఆ అంచనాలకు అనుగుణంగానే ఉన్నాయి. కొవిడ్ మహమ్మారి సంక్షోభం తదనంతరం ఆర్థిక వ్యవస్థ వేగంగా పుంజుకున్న తర్వాత, వృద్ధి రేటు ఈ స్థాయికి చేరడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం.ఇక, 2024-25 ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికం (జనవరి-మార్చి 2025) విషయానికొస్తే, జీడీపీ వృద్ధి రేటు 7.4 శాతంగా నమోదైంది. అయితే, 2023-24 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో నమోదైన 8.4 శాతం వృద్ధితో పోలిస్తే ఇది తక్కువేనని ఎన్ఎస్ఓ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. మరోవైపు, చైనా ఆర్థిక వ్యవస్థ 2025 మొదటి మూడు నెలల కాలంలో (జనవరి-మార్చి) 5.4 శాతం వృద్ధిని నమోదు చేసినట్లు గణాంకాలు పేర్కొంటున్నాయి.

# పోలవరం బ్యాక్ వాటర్‌పై జాయింట్ సర్వే

(మొదటి పేజి తరువాయి)

మేరకు క్షేత్రస్థాయిలో జాయింట్ సర్వే నిర్వహించాలని నిర్ణయించింది. పోలవరం ప్రాజెక్టకు సంబంధించి న క్రాస్ సెక్షన్లు, ఇతర సాంకేతిక సమాచారా న్ని కూడా సేకరించాలని పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ), సిడబ్ల్యూసి హైదరాబాద్ వి భాగాన్ని ఆదేశించింది. ఈ మేరకు కేంద్ర జల సంఘం (సిడబ్లూసి) చీఫ్ ఇంజనీర్ (హైడ్రలాజికల్ స్టడీస్ ఆర్గనైజేషన్) విశాల్ గార్గ్ ఆదేశా లు జారీచేశారు. ఈ అధ్యయనానికి అయ్యే ఖ ర్చును పోలవరం ప్రాజెక్టు అథారిటీ(పిపిఏ) భ రించనున్నది.పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ని ర్మాణం వల్ల బ్యాక్‌వాటర్ కారణంగా తెలంగాణలోని ఆరు ప్రధాన వాగుల్లో డ్రైనేజీ వ్యవస్థకు తీవ్ర అంతరాయం కలుగడంతో పాటు అనేక గ్రామాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేస్తూ తమ అభ్యంతరాలను కేంద్ర జలసంఘం దృష్టికి తీసుకువెళ్ళింది. ఈ నేపథ్యం లో గత ఏప్రిల్ 8వ తేదీన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల అధికారులతో జరిగిన అంతర్రాష్ట్ర సమావేశంలో ఈ ఆరు వాగులపై డ్రైనేజీ సమస్యల అధ్యయనం చేయాలని నిర్ణయించారు. దీనికి అనుగుణంగా, పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ కేంద్ర జల సంఘాన్ని అధ్యయనం చేయాలని కోరింది. దీని ఆధారంగా కేంద్ర జల సం ఘం ఈ నెల 23న పోలవరం ప్రాజెక్టు అథారిటీ మెంబర్ సెక్రటరీకి ఒక లేఖ రాసింది.

# సంపద సృష్టితోనే సంక్షేమ పథకాలు సాధ్యం


(మొదటి పేజి తరువాయి)

ప్రస్తుతం ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, డ్రోన్లు కీలక పాత్ర పోషిస్తున్నాయి. సీసీ కెమెరాలు, సెన్సార్లు, ఐఓటీలు.. ఇలా చాలా టెక్నాలజీ వచ్చింది. ఇప్పుడు సమాజానికి కావాల్సింది పారిశ్రామికవేత్తలే. నేను నాలుగోసారి ముఖ్యమంత్రిగా ఉన్నా.. చాలా మంది నాయకులను చూశాను. సరైన సమయంలో సరైన నాయకుడిగా మోదీ ప్రధానిగా ఉన్నారు. మోదీ నాయకత్వం.. దేశానికి ఓ ప్రధాన బలం అన్నారు. అమరావతిలో దేశంలోనే మొట్టమొదటి క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేస్తున్నాం. గతంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అన్నాను.. ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంటున్నాను. విశాఖలో టీసీఎస్ మొదలవుతోంది.. ఆర్సెల్లార్ మిట్టల్ పరిశ్రమ ప్రారంభం కాబోతోంది. విశాఖకు గూగుల్ రాబోతోంది. ఏపీలో గ్రీన్ ఎనర్జీకి మంచి అవకాశాలు ఉన్నాయని వివరించారు. సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీ.. అన్నింటిలోనూ ఏపీ ముందు వరుసలో ఉంది. గ్రీన్ ఎనర్జీ కోసం ఎన్నో కంపెనీలు చాలా ఆసక్తిగా ఉన్నాయి. ఏడాదిలో రూ.5లక్షల కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలు అందుకున్నాం. ఈ ప్రాజెక్టుల ద్వారా నాలుగున్నర లక్షల ఉద్యోగాలు వస్తాయి. మైనింగ్, టూరిజంలోనూ ఏపీలో మంచి అవకాశాలు ఉన్నాయని బాబు అన్నారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటవుతోంది. 175 నియోజకవర్గాల్లో 175 పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేస్తాం. ప్రతి ఇంటి నుంచి ఓ పారిశ్రామికవేత్త రావాలన్నదే నా లక్ష్యం అన్నారు. దావోస్‌లో ఏటా పారిశ్రామికవేత్తల సదస్సు జరుగు తుందని, అక్కడికి వెళ్లొద్దని కొందరు తనకు సూచించారని చంద్రబాబు తెలిపారు. అక్కడ ప్రముఖులతో సంబంధాల దృష్ట్యా పేదలు ఓట్లు వేయరని చెప్పారని గుర్తు చేశారు. ఆ సమయంలో ప్రధాని కూడా దావోస్ వెళ్లలేదని పేర్కొన్నారు. 1995 నుంచి తాను మాత్రమే దావోస్‌కు తరచూ వెళ్తున్నానని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. సంపద సృష్టి జరగాలని, అది పారిశ్రామికవేత్తల ద్వారానే సాధ్యమని ఉద్ఘాటించారు. సంపద సృష్టి ద్వారానే పేదల ఆదాయం పెరుగుతుందని స్పష్టం చేశారు. ఏపీ అభివృద్ధి, పెట్టుబడుల అవకాశాలు, ప్రభుత్వ విధానాలపై ప్రసంగించారు. ఆదాయం పెరిగితే సంక్షేమ కార్యక్రమాలు చేపట్టవచ్చని వెల్లడించారు. సరైన సమయంలో దేశానికి ప్రధానిగా నరేంద్రమోదీ ఉన్నారని ప్రశంసించారు. భారత్‌కు మోదీ నాయకత్వం ప్రధాన బలమని కొనియాడారు. చైనా ఆర్థిక వ్యవస్థ భారత్‌కు నాలుగున్నర రెట్లు-, అలాగే అమెరికా ఆర్థిక వ్యవస్థ ఏడు రెట్లు ఎక్కువని వివరించారు. సరైన పాలసీలు రూపొందిస్తే మన ప్రగతిని ఎవరూ ఆపలేరని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. దేశానికి రానున్న పదేళ్లు అత్యంత కీలకమని అన్నారు. హైదరాబాద్ బ్రౌన్ ఫీల్డ్ సిటీ-.. అమరావతి గ్రీన్ ఫీల్డ్ సిటీ- అని అభివర్ణించారు. ఐటీ- పరిశ్రమల వల్లే హైదరాబాద్‌కు లబ్ధి జరిగిందని స్పష్టం చేశారు. 2047 విజన్ లక్ష్యంగా భారత్ ముందుకు సాగుతోందని వివరించారు. సాంకేతిక విప్లవంలో చాలా మార్పులు వచ్చాయని, ఏపీలో 15 శాతం వృద్ధి రేటు- తన లక్ష్యమని వెల్లడించారు. డెమోగ్రాఫిక్ డివిడెండ్‌ను భారత్ సరిగా ఉపయోగించుకోవాలని.. ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, డ్రోన్లదే నేడు కీలకపాత్ర అని వివరించారు. ఇప్పుడు సమాజానికి కావాల్సింది పారిశ్రామికవేత్తలేనని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# బ్రహ్మోస్‌తో పాక్‌కు నిద్రలేని రాత్రులు

(మొదటి పేజి తరువాయి)

శుక్రవారం ప్రధాని మోడీ ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మోడీ ప్రసంగిస్తూ త్రివిధ దళాలను, ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో మన సోదరీమణుల కోపాన్ని ప్రపంచమంతా చూసిందని తెలిపారు. పాకిస్థాన్ లోపల.. వందల మైళ్ల లోపల.. వారి ఇళ్లల్లోకి చొరబడి ఉగ్రవాద స్థావరాలను నాశనం చేసినట్లు- తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్థాన్ గజగజలాడిందని.. దెబ్బతో పాకిస్థాన్ కాళ్ల బేరానికి వచ్చి కాల్పుల విరమణకు విజ్ఞప్తి చేసిందని వెల్లడించారు. ఈ సందర్భంగా భారత సైన్యం పనితీరుపై ప్రధాని ప్రశంసలు కురిపించారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు. స్వదేశీ ఆయుధ సామర్థం, మేకిన్ ఇండియా శక్తిని ఇది ప్రపంచానికి చూపించింది. పాకిస్థాన్‌లో వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉగ్రస్థావరాలను నాశనం చేశాం. భారత ఆయుధాలు, క్షిపణి వ్యవస్థలు పాక్ భూభాగంలోకి చొచ్చుకెళ్లి శత్రువులను గడగడలాడించాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కాన్పూర్‌లో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన ఆయన.. అమేథీలోని ఏకే203 రైఫిల్ ఉత్పత్తి ప్రారంభమైందన్నారు. భారత సైన్యం దాడులకు



దిగివచ్చిన పాకిస్థాన్.. యుద్ధాన్ని ముగించాలంటూ వేడుకుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అణ్వాయుధ బెదిరింపులకు భారత్ బయపడదని, దాని ఆధారంగా నిర్ణయాలు తీసుకోదన్నారు. పాకిస్థాన్ కుట్రలు, కుతంత్రాలు ఇక పనిచేయవని స్పష్టం చేశారు. ప్రతి ఉగ్రదాడికి తగిన సమాధానం చెప్పడమే భారత్ సిద్ధాంతమన్నారు. అందుకు సమయం, అనుసరించే విధానాన్ని సాయుధ బలగాలే నిర్ణయిస్తాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఉగ్రదాడులపై భారత్ ఎప్పుడూ తీవ్రంగా స్పందిస్తుందని.. సైన్యం సమయం, ప్రణాళికలు వేసుకుని దాడి చేస్తుందని చెప్పుకొచ్చారు. ఇక అణు బెదిరింపులకు భారత్ ఎప్పుడూ భయపడదని తెలిపారు. స్వచ్ఛమైన కాన్పూర్ శైలిలో చెప్పాలంటే.. శత్రువు ఎక్కడున్నా వాళ్ల అంతు చూస్తామని మోడీ హెచ్చరించారు. కేవలం స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన ఆయుధాలనే ఆపరేషన్ సిందూర్‌లో ఉపయోగించినట్లు- చెప్పారు. ప్రపంచమంతా మేక్ ఇన్ ఇండియా శక్తిని.. మన దేశీ ఆయుధాలను చూసిందన్నారు. ఇక మన బ్రహ్మోస్ క్షిపణులు శత్రు భూభాగంలోకి ప్రవేశించి లక్ష్యాలను గుర్తించి విధ్వంసం సృష్టించిందని వెల్లడించారు. రక్షణ రంగంలోని పెద్ద కంపెనీలన్నీ ఉత్తరప్రదేశ్‌లోనే ఉన్నాయని.. అమేథీకి సమీపంలోనే ఏకే-203 రైఫిల్ ఉత్పత్తి ప్రారంభమైందని చెప్పారు. బ్రహ్మోస్ కొత్త చిరునామా ఉత్తరప్రదేశేనని మోడీ ప్రకటించారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్ర దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో భారత ప్రభుత్వం.. పాకిస్థాన్‌పై కఠిన నిర్ణయాలు తీసుకుంది. సింధు జలాలు నిలిపేసింది. వీసాలను రద్దు చేసింది. అలాగే అటారీ సరిహద్దు నిలిపేసింది. ఇక మే 7న పాకిస్థాన్‌పై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. దాదాపు 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. అంతేకాకుండా పాకిస్థాన్ వైమానిక స్థావరాలు దెబ్బతిన్నాయి. ఈ కార్యక్రమంలో సిఎం యోగి ఆదిత్యానాథ్ తదితరులు పాల్గొన్నారు.

# 'వెన్నుపోటు దినం'

(మొదటి పేజి తరువాయి)

'వెన్నుపోటు దినం' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ నేతలతో కలిసి 'వెన్నుపోటు దినం' పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు, ప్రజల సంక్షేమాన్ని ఏమాత్రం పట్టించుకోని దుర్మార్గమైన పాలన అందిస్తున్నారని ఆరోపించారు. దేశ చరిత్రలో ఇటువంటి పాలనను ఎప్పుడూ చూడలేదని ఆయన వ్యాఖ్యానించారు. ప్రభుత్వ ఈ వైఖరిని ప్రశ్నిస్తూ, వైసీపీ తలపెట్టిన 'వెన్నుపోటు దినం' నిరసన కార్యక్రమాల ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు కళ్లు తెరిపిస్తామని సజ్జల పేర్కొన్నారు.చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తన ఏడాది పాలనలో నిరంకుశ, అరాచక విధానాలను ప్రజలకు పరిచయం చేసిందని సజ్జల విమర్శించారు. కూటమి పార్టీలు మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను భ్రమల్లోకి నెట్టి అధికారంలోకి వచ్చి జూన్ 4వ తేదీకి ఏడాది అవుతోందని, ఒక్క ఎన్నికల హామీని కూడా పూర్తిగా అమలు చేయకుండా ప్రజలను దారుణంగా మోసం చేయడం చరిత్రలో ఎన్నడూ జరగలేదని ఆయన అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించకుండా ఉండేందుకు రాష్ట్రంలో భయోత్పాత వాతావరణాన్ని సృష్టిస్తున్నారని ఆరోపించారు.అధికారంలోకి వచ్చిన చంద్రబాబు, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడం చాలా కష్టమని చెబుతున్నారని సజ్జల ఎత్తి చూపారు. సంపద సృష్టిస్తానని, పేదల బతుకుల్లో వెలుగులు నింపుతానంటూ ప్రగల్భాలు పలికిన చంద్రబాబు, ఇప్పుడు 'పీ-4' అంటూ కొత్త నాటకాలకు తెరతీశారని, పేదరిక నిర్మూలన బాధ్యత నుంచి తప్పుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. 1995లో సొంత మామకు వెన్నుపోటు పొడిచి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు, ఆ తర్వాత 1999, 2014, 2024 ఎన్నికల్లోనూ ప్రజలను మోసం చేసి అధికారం చేపట్టారని విమర్శించారు. గతంలో హామీలను అమలు చేస్తానంటూ అబద్ధాలు చెప్పిన చంద్రబాబు, ఇప్పుడు బరితెగించి హామీలను అమలు చేయడం కుదరదంటూ నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారని సజ్జల మండిపడ్డారు.

చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తొలి ఏడాదిలోనే రాష్ట్రంపై రూ.1.49 లక్షల కోట్ల అప్పుల భారం మోపారని, ఆ సొమ్మును దేనికి వినియోగించారో తెలియడం లేదని సజ్జల అన్నారు. ఆనాడు మామకు వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు, ఈరోజు నేరుగా తనను నమ్మి ఓటు వేసిన ప్రజలనే వెన్నుపోటు పొడిచారని అన్నారు. ఈ మోసాన్ని ప్రశ్నిస్తూ వైసీపీ 'వెన్నుపోటు దినం' నిర్వహిస్తోందని ఆయన తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో పార్టీ శ్రేణులు ర్యాలీలుగా వెళ్లి స్థానిక అధికారులకు వినతిపత్రాలు సమర్పిస్తాయని చెప్పారు. ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేయాలని, ఈ ఏడాది కాలంగా ప్రజలకు ఇస్తామన్న అన్ని పథకాల లబ్ధిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పార్టీ శ్రేణులతో పాటు మోసపోయిన ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వాన్ని నిలదీయాలని సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రులు ధర్మాన కృష్ణదాస్, ఆదిమూలపు సురేష్, అంబటి రాంబాబు, సాకే శైలజానాథ్, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, కల్పలతారెడ్డి, కుంభా రవి, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ సుందరి ఎవరో ?

(మొదటి పేజి తరువాయి)

, ఇటు రాష్ట్ర పర్యాటక శాఖ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఈ చివరి ఘట్టాన్ని వీక్షించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, సెలబ్రిటీలు, సినీ, రాజకీయ ప్రముఖులు కూడా హాజరవుతున్నారు. ఇందుకు అనుగుణంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు జరిగాయి. 72వ ప్రపంచ సుందరిగా ఎంపికైన విజేత తలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కిరీటం పెట్టనున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 108 మంది వివిధ దేశాల పోటీదారులు అందం, ఉద్దేశం, ఐక్యతను జరుపుకునే ఈ కార్యక్రమంలో మిస్ వరల్డ్ కిరీటం కోసం పోటీపడతారు. సుమారు 20 రోజుల పాటు జరిగిన వివిధ కార్యక్రమాల్లో వీరంతా పాల్గొని తమ ప్రతిభను చాటటంతో పాటు, తెలంగాణలో ప్రముఖ పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతాలను సందర్శించిన సంగతి తెలిసిందే.'తెలంగాణ జరూర్ ఆనా నినాదాన్ని' ఈ వేడుక ద్వారా ప్రపంచవ్యాప్తం చేశారు. గ్రాండ్ ఫినాలేలో విజేతగా ఎంపికైన వారికి రూ.8.5 కోట్ల ప్రైజ్ మనీని అందించనున్నారు.కాగా ఈ వేడుకకు మిస్ వరల్డ్ 2016 స్టెఫానీ డెల్ వాలె, భారతీయ ప్రెజెంటర్ సచిన్ కుంభర్ హోస్ట్‌లుగా వ్యవహరిస్తారు. బాలీవుడ్ తారలు జాక్వెలిన్ ఫెర్నాండెజ్, ఇషాన్ ఖట్టర్ ఫైనల్స్‌లో స్టేజ్ పైన లైవ్ ప్రదర్శనలు ఇవ్వనున్నారు. ప్రముఖ మానవతావాది, నటుడు సోనూ సూద్‌కు మిస్ వరల్డ్ హ్యూమానిటేరియన్ అవార్డును ప్రధానం చేయనున్నారు. ఆయన ఫైనల్స్ కు న్యాయ నిర్ణేతగా కూడా వ్యవహరిస్తారు. ఇతర జ్యూరీలుగా సుధా రెడ్డి, డాక్టర్ కారినా టర్రెల్ (మిస్ ఇంగ్లాండ్ 2014), మిస్ వరల్డ్ సీఈఓ జూలియా మోర్లీ ఉన్నారు. మిస్ వరల్డ్ 2017, బాలీవుడ్ నటి మనుషి చిల్లర్ ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా కనిపించనున్నారు. ఈ గ్రాండ్ ఫినాలే కార్యక్రమం భారతదేశంలో సోనీ లివ్లో లైవ్, మిస్ వరల్డ్ యూ ట్యూబ్ ఛానెల్ లో ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. దాదాపు 150 దేశాల్లో జాతీయ టెలివిజన్లో ఈ కార్యక్రమం ప్రసారం చేసేందుకు ఏర్పాట్లు చేశారు.

ఫైనల్స్‌లో ఎంపిక విధానం

మిస్ వరల్డ్ 2025లో పాల్గొన్న 108 మంది పోటీదారుల నుండి, ప్రతి ఖండం అంటే అమెరికా, కరీబియన్, ఆఫ్రికా, యూరప్, ఆసియా, ఓషియానియా నుండి 10 మంది సెమీ ఫైనలిస్టులు, మొత్తం 40 మంది క్వార్టర్ ఫైనల్స్‌కు చేరతారు. %-% కొందరు పోటీదారులు ఫాస్ట్-ట్రాక్ ఛాలెంజ్‌ల ద్వారా ఇప్పటికే క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# కూటమి అరాచక పాలనకు ఏడాది

**జూన్ 4న వెన్నుపోటు దినంగా నిరసన -జగన్ పిలుపు మేరకుకార్యక్రమాలు: సజ్జల**

**అమరావతి,మే30 ఆంధ్ర ప్రగతి:** రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ అరాచక, మోసపూరిత పాలనకు జూన్ 4కు ఏడాది అవుతుందని వైసీపీ రాష్ట్ర కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణ రెడ్డి అన్నారు.. ఆ రోజు వైసిపి నిరసన దినంగా పిలుపునిచ్చిందని అన్నారు. అమరావతిలో మీడియాతో మాట్లాడుతూ..ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిన చంద్రబాబు పాలనకు నిరసనగా జూన్ 4న వెన్నుపోటు దినం కార్యక్రమానికి జగన్ పిలుపునిచ్చినట్లు తెలిపారు. ప్రతీ జిల్లా, నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు..ఏడాదిలో ఒక్కటంటే ఒక్క హామీ కూడా అమలు చేయలేదని విమర్శించారు. ప్రశ్నించే గొంతులు లేవకుండా భయోత్పాతాన్ని సృష్టించిన ప్రభుత్వం దేశ చరిత్రలోనే ఉండదన్నారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి ఏడాది లోనే 95 శాతం హామీలు అమలు చేశారని కొనియాడారు. ఏడాదిలో ఎంత విధ్వంసం చేయాలో చంద్రబాబు చూపించారని ఎద్దేవా చేశారు.. అధికారం చేతిలో ఉంటే ఎన్ని దాడులు చేయొచ్చనేది చేసి చూపించారన్నారు. సంపద సృష్టిస్తానని చెప్పి అధికారంలోకి వచ్చారని.. ఇప్పుడు పీ4 అంటున్నారని వైసీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణ రెడ్డి తెలిపారు. ఎవర్నో తీసుకువస్తాను.. మీరు మీరు చూసుకోండి అంటున్నారని.. ఈ మధ్య మరీ బరితెగించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు.. ఎవరూ ప్రశ్నించకుండా హింసాకాండ క్రియేట్ చేస్తున్నారన్నారు.. గతంలో మామకు వెన్నుపోటు-



పొడిచారు.. ఇప్పుడు రాష్ట్ర ప్రజలందరికీ పొడుస్తున్నారని విమర్శించారు.. వెన్నుపోటుకు పేటెంట్ అంటే చంద్రబాబే గుర్తుకు వస్తారన్నారు.. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఏడాది కాలంలో ఒక్కటి కూడా పూర్తిగా అమలు చేయకుండా ప్రజలను వెన్నుపోటు-పొడిచిందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో జూన్ 4న పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన వెన్నుపోటుదినం పోస్టర్‌ను నేతలతో కలసి సజ్జల ఆవిష్కరించారు.

చంద్రబాబు సీఎంగా తొలి ఏడాదిలోనే రూ.1.49 లక్షల కోట్లు అప్పులు చేశారు. ఆ సొమ్ము దేనికి వినియోగించారో తెలియదు. ఆనాడు మామాకు వెన్నుపోటు- పొడిస్తే, ఈ రోజు నేరుగా తనను నమ్మి ఓటు- వేసిన ప్రజలకే వెన్నుపోటు- పొడిచారు. దీనిని ప్రశ్నిస్తూ వైయస్‌ఆర్‌సీపీ వెన్నుపోటు-దినంను నిర్వహిస్తోంది. నియోజకవర్గ స్థాయిలో పార్టీ శ్రేణులు ర్యాలీలుగా వెళ్ళి స్థానికంగా ఉన్న అధికారులకు మెమోరాండంలు సమర్పిస్తాయి. ఎన్నికల హామీలను అమలు చేయాలని, ఈ ఏడాది కాలంగా ప్రజలకు ఇస్తామన్న అన్ని పథకాల లబ్ధిని దానిని తక్షణం విడుదల చేయాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులతో పాటు- మోసపోయిన ప్రజలు కూడా పాల్గొని, ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిస్తున్నామని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.

# ఉగ్రచర్యలకు ప్రతీకారం తీర్చుకుంటామని వాగ్దానం చేసా

**బీహార్ పర్యటనలో ప్రధాని మోడీ**

**పట్నా,మే30 ఆంధ్ర ప్రగతి:**



పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేస్తామని బిహార్ పర్యటన సందర్భంగా గతంలో తానిచ్చిన హామీ నేరవేర్చానని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ప్రతిదాడి చేసి ప్రతీకారం తీర్చుకున్నామని అన్నారు. భారత్ మహిళల సిందూరం శక్తి ఎలా ఉంటుందో పాకిస్థాన్ చూసిందని ప్రధాని మోదీ అన్నారు. పాకిస్థాన్ ఆర్మీ తమకు రక్షణగా ఉందని ఉగ్రవాదులు భావిస్తున్నారని, వారికి సైతం భారత్ దెబ్బ ఎలా ఉంటు-ందో రుచి చూపించామని ఎద్దేవా చేశారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ బిహార్ రాష్ట్రంలో పర్యటిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం ఆయన కరకట్‌లో నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. శ్రీరాముడు ఒక్కసారి మాట ఇచ్చారంటే.. దానికి కట్టుబడి ఉంటారన్నారు. అదే విధానాన్ని తామూ అనుసరిస్తున్నట్లు తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి జరిగిన రెండో రోజు అంటే మే 24వ తేదీన బిహార్‌లో ప్రధాని మోదీ పర్యటించారు. ఈ సందర్భంగా పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలను ధ్వంసం చేస్తామంటూ బిహార్‌లోని మధుబన్‌లో నిర్వహించిన ర్యాలీలో ప్రకటించారు. నాడు ఇచ్చిన మాటకు కట్టు-బడి పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ వాగ్దానం చేసిన 35 రోజులకు మళ్లీ తాను బిహార్‌కు వచ్చానని ప్రధాని మోదీ చెప్పుకొచ్చారు. అంతేకాదు.. పాకిస్థాన్‌ను మోకాళ్లపై నిలబెట్టామని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ఇది నయా భారత్ శక్తి అంటూ ఆయన అభివర్ణించారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్‌కు భారత్ శక్తి బాగా అర్థమైందన్నారు. అయితే ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ జరుపుతున్న పోరు ఆగలేదని స్పష్టం చేశారు. మరోసారి ఈ తరహా దాడి జరిగితే మాత్రం పాము తలను నాశనం చేస్తామని ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌ను ప్రధాని మోదీ పరోక్షంగా హెచ్చరించారు. మరికొన్ని నెలల్లో బిహార్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో వరుసగా మరోసారి అధికారం చేజిక్కించుకోవాలని ఎన్డీయే కూటమి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ప్రస్తుతం బిహార్‌లో ఎన్డీయే కూటమి అధికారంలో ఉన్న సంగతి తెలిసిందే. జేడీయూ అధినేత నితీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 80 స్థానాలను గెలుచుకుని అతి పెద్ద పార్టీగా అవతరించింది. ఇవే ఎన్నికల్లో జేడీయూ 45 స్థానాలకు కైవసం చేసుకుంది. మిత్ర ధర్మంలో భాగంగా సీఎం పదవి నితీశ్ కుమార్ చేపట్టారు. అదీకాక.. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 29 స్థానాలను ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు గెలుచుకున్న విషయం విదితమే.

# పులివెందులలో టీడీపీ ఫ్లెక్సీల ధ్వంసం..

**ఎంపీ పీఏ సహా 15 మంది వైసీపీ నేతలపై కేసు**

మహానాడు సందర్భంగా కడప జిల్లా పులివెందులలో తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ఫ్లెక్సీలను ధ్వంసం చేసిన ఘటనలో 15 మంది వైసీపీ నేతలపై కేసు నమోదైంది. నిందితుల జాబితాలో కడప వైసీపీ ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి వ్యక్తిగత సహాయకుడు (పీఏ) రాఘవరెడ్డిని ప్రధాన నిందితుడిగా (ఏ1) చేర్చగా, పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్‌ను ఐదో నిందితుడిగా (ఏ5) పేర్కొన్నారు.మహానాడు నేపథ్యంలో పులివెందులలోనూ టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అయితే, ఈ ఫ్లెక్సీలను గుర్తుతెలియని వ్యక్తులు చించివేసి, ధ్వంసం చేశారు. ఈ ఘటనపై టీడీపీ శ్రేణుల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమైంది. వారి ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.ప్రాథమిక విచారణ అనంతరం ఈ ఘటనలో వైసీపీకి చెందిన పలువురు స్థానిక నాయకుల ప్రమేయం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ మేరకు మొత్తం 15 మందిపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు తెలిసింది. ముఖ్యంగా, ఎంపీ అవినాశ్ రెడ్డి పీఏ రాఘవరెడ్డి, పులివెందుల మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్ వంటి కీలక నేతల పేర్లు నిందితుల జాబితాలో ఉన్నాయి. ఈ ఘటనతో పులివెందులలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది.

# రేషన్ సరుకుల పంపిణీలో పారదర్శకత

**వృద్ధులు, వికలాంగులకు ఇంటివద్దకే సరుకులు**

**జూన్ 1నుంచి ఆదివారాల్లోనూ పంపిణీ ఏర్పాట్లు**

**అధికారులతో సమీక్షించిన మంత్రి నాదెండ్ల మనోహర్**

**విజయవాడ,మే30 ఆంధ్ర ప్రగతి:**



ప్రజా పంపిణీ వ్యవస్థలో డీలర్లే ముఖ్యమని, వారు బాధ్యతతో సరుకులు పంపిణీ చేయాలని,ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా ఉండేందుకు ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సరకుల పంపిణీ చేపడుతుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వానికి మంచిపేరు తెచ్చేలా రేషన్ డీలర్లు పనిచేయాలని కోరారు. విజయవాడలో కలెక్టర్లు, పౌరసరఫరాలశాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. కూటమి ప్రభుత్వం నిర్ణయం మేరకు జూన్ 1 నుంచి డీలర్లు రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసరాల పంపిణీకి సిద్ధం కావాలని ఆదేశించారు. గతంలో కార్డుదారుల కుటు-ంబాలకు కుటు-ంబ పెద్దలా ఉన్న రేషన్ డీలర్లు అదే విధంగా ఇప్పుడు కూడా మనసుపెట్టి పనిచేసి లబ్ధిదారులకు గౌరవంగా సేవలందించాలన్నారు. రేషన్ దుకాణాల పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూడటం, సరైన తూకంతో సరకులు పంపిణీ చేయటం, ధరలు, స్టాక్ బోర్డ్, పోస్టర్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. దివ్యాంగులు, 65 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఇంటివద్దే రేషన్ సరకులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతినెల ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు ఆదివారాల్లో సైతం సరకుల పంపిణీ పూర్తి చేయాలన్నారు. ఒకటో తేదీ నుంచి 5వ తేదీలోపే దివ్యాంగులు, వృద్ధులకు రేషన్ సరకులు పంపిణీ చేసేందుకు చొరవ చూపాలని మంత్రి సూచించారు. వాట్సప్ గ్రూపు ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం అందించడం వల్ల కార్డుదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడవచ్చన్నారు. ఒకవేళ ఎప్పుడైనా సాంకేతిక సమస్యలు ఎదురైనాసరే కార్డుదారులకు ఇబ్బందిలేకుండా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సరుకుల పంపిణీ జరగాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ-పోస్, వేయింగ్ మిషన్ల రిపేర్లకు సంబంధించి సర్వీసు క్యాంపులు ప్రతి జిల్లాలో ఏర్పాటు చేశామన్నారు.

# పదో తరగతి పరీక్షల పునర్ మూల్యాంకనం

**పేపర్లు దిద్దిన ఐదుగురు ఎవల్యూటర్లపై వేటు**

**అమరావతి,మే30 ఆంధ్ర ప్రగతి:** పదోతరగతి పరీక్ష జవాబు పత్రాల పునర్ మూల్యాంకనంలో లోటు పాట్లంటూ వచ్చిన వార్తలకు సంబంధించి ఏపీ విద్యాశాఖ (శుక్రవారం కీలక ప్రకటన విడుదల చేసింది. ఈ వ్యవహారంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఎవల్యూషన్‌లో పొరపాట్లు చేసినట్లు గుర్తించింది. పదోతరగతి పేపర్లు దిద్దిన ఐదుగురు ఎవల్యూవేటర్లను సస్పెండ్ చేస్తూ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి రీవెరిఫికేషన్- 64,251, రీకౌంటింగ్- 2112 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 55,118 పేపర్లు.. 24,550 మంది విద్యార్థులకు సంబంధించినవి ఉన్నాయి. మూల్యాంకనంలో నిర్లక్ష్యం వహించినట్లుగా భావించిన 144 పేపర్లు ఒక మార్కు తేడాతో వచ్చినవేనని విద్యాశాఖ గుర్తించింది. వీటిలో అత్యధికంగా ఒకటి లేదా ఎక్కువ మార్కులు వచ్చినా ఎవల్యూవేటర్లు పట్టించుకోకుండా లెక్కించినట్లు అధికారుల పరిశీలనలో తేలింది. మార్కులను వేసే సమయంలో తప్పులు ఎక్కువగా దొర్లినట్లు విద్యాశాఖ గుర్తించింది. రీ వెరిఫికేషన్, రీకౌంటింగ్ ఫలితాలు జూన్ 1వ తేదీన ఫైనల్ చేస్తామని విద్యాశాఖ వెల్లడించింది. వచ్చే ఏడాది నుంచి ఓఎంఆర్‌షీట్ డిజైన్లలో స్వల్పమార్పులు చేయాలని పదోతరగతి బోర్డుకు ఏపీ విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది.

# ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు గట్టిగా బుద్ధి చెప్పాం

**భద్రతా దళాలకు అమిత్ షా ప్రశంసలు - కాశ్మీర్ అభివృద్ధిని కొనసాగిస్తామని ప్రకటన**

**శ్రీనగర్,మే30 ఆంధ్ర ప్రగతి:** పాక్‌పై ప్రతీకార దాడిలో భరాత దళాల సామర్థ్యం అభినందనీయమని, మన సత్తా ఏమిటో చాటాని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. భారత్‌పై దాడిచేస్తే ధీటుగా సమాధానం ఇస్తామన్న ప్రధాని మోడీ ప్రకటన మేరకు పాక్‌కుమన దెబ్బను చూపామని అన్నారు. పాకిస్థాన్ దుశ్చర్యలను దీటుగా తిప్పికొట్టిన భారత సరిహద్దు భద్రతా దళాలపై అమిత్ షా ప్రశంసలు కురిపించారు. అలాగే కాశ్మీర్‌లో చేపట్టిన అభివృద్ధి కొనసాగుతుందన్నారు. దీనిని ఎవరూ అడ్డుకోలేరని అన్నారు.ఉగ్రదాడులతో ఆపాలనుకుంటే కఠినంగా జవాబిస్తామని హె÷-చరించారు.ఇటీవల చేపట్టిన సైనిక ఆపరేషన్ సమయంలో పాక్‌లోని 118 పోస్టులను మన దళాలు ధ్వంసం చేశాయని అన్నారు. వారి సమాచార, నిఘా నెట్‌వర్క్‌ను కూల్చివేశాయన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారిగా జమ్మూ కశ్మీర్‌లో పర్యటించిన ఆయన.. బీఎస్ఎఫ్ కొట్టిన దెబ్బకు శత్రుదేశం కోలుకునేందుకు ఏళ్లు పట్టే అవకాశం ఉందన్నారు. ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా మనం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు ప్రతిస్పందనగా పాకిస్థాన్ సైన్యం మన సరిహద్దులోని పౌరులపై దాడులు చేసింది. వీటిని మన బీఎస్ఎఫ్ దళాలు దీటుగా తిప్పికొట్టాయి. దాదాపు 118 పాక్ పోస్టులను ధ్వంసం చేశాయి. శత్రువుల నిఘా వ్యవస్థను ఒక్కొక్కటిగా కూల్చివేశాయి. వాటిని పునరుద్ధరించేందుకు శత్రువులకు దాదాపు నాలుగు



నుంచి ఐదేళ్లు పడుతుందని అమిత్ షా పేర్కొన్నారు. బీఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ నుంచి తనకు అందించిన సమాచారం ప్రకారం.. పాక్ సైనిక సమాచార, నిఘా వ్యవస్థలకు భారీ దెబ్బ తగిలిందన్నారు. కొంతకాలం పూర్తి సమాచార ఆధారిత యుద్ధాన్ని చేసే పరిస్థితిలో వారు లేరన్నారు. ఈ సందర్భంగా బీఎస్ఎఫ్ సంసిద్ధతపై అమిత్ షా ప్రశంసలు కురిపించారు. అప్రమత్తంగా ఉంటూ స్పష్టమైన వ్యూహాలను విజయవంతంగా అమలు చేశారని కొనియాడారు. భారత సరిహద్దులో ఎటు-వంటి దాడులు జరిగినా మొదట ఆ భారాన్ని మోసేది బీఎస్ఎఫ్ జవాన్లేనని అన్నారు. జమ్మూ కశ్మీర్‌లో రెండు రోజుల పర్యటనలో భాగంగా.. ఇటీ-వల పాకిస్థాన్ జరిపిన దాడుల సందర్భంగా నష్టపోయిన కుటు-ంబాలను అమిత్ షా పరామర్శించారు. పాక్ దాడుల్లో దెబ్బతిన్న ఇళ్లు, వ్యాపార కేంద్రాలు, ప్రార్థనా మందిరాలకు సంబంధించిన పరిహార ప్యాకేజీని కేంద్రం త్వరలో ప్రకటిస్తుందన్నారు. పాక్ దాడుల్లో దెబ్బతిన్న పలు ప్రాంతాలను పరిశీలించిన ఆయన అక్కడి స్థానికులతో మాట్లాడారు.

# ఉగ్రవాదులు మరణిస్తే సంతాపమా?

**కొలంబియా తీరుపై శశిథరూర్ అసహనం -పాక్ ప్రాయోజిత ఉగ్రవాదాన్ని ఎండగట్టిన థరూర్ బృందం**

**న్యూఢిల్లీ,మే30 ఆంధ్ర ప్రగతి:** ఉగ్రవాద దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన భారత పౌరుల పట్ల కనీస సానుభూతి వ్యక్తం చేయకపోగా.. భారత్ దాడుల తర్వాత పాక్‌లో చనిపోయినవారికి మాత్రమే సంతాపం తెలిపిన కొలంబియా ప్రభుత్వ వైఖరి తీవ్రంగా నిరాశపరిచిందని భారత ప్రతినిధి శశిథరూర్ వ్యాఖ్యానించారు.

ఆపరేషన్ సిందూర్‌కు దారితీసిన పరిస్థితులు, భారత్ తీసుకున్న చర్యలను కొలంబియా అధికారులకు వివరించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు శశిథరూర్ స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌లో ప్రాణాలు కోల్పోయిన వారికి



కొలంబియా ప్రభుత్వం సంతాపం తెలపడంపై కాంగ్రెస్ నాయకుడు శశిథరూర్ అసహనం వ్యక్తం చేశారు. ఉగ్రవాదంపై పాకిస్థాన్ అనుసరిస్తున్న విధానాన్ని ఎండగట్టేందుకు భారత పార్లమెంటరీ అఖిలపక్ష ప్రతినిధి బృందాలు పలు దేశాల్లో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. అందులో శశిథరూర్ నాయకత్వంలోని బృందం ప్రస్తుతం కొలంబియాకు వెళ్లింది. ఈక్రమంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాద దాడుల బాధితులపై సానుభూతి వ్యక్తపరచకుండా.. భారత్ దాడుల తర్వాత పాక్‌లో ప్రాణాలు కోల్పోయిన వారికి కొలంబియా ప్రభుత్వం సంతాపం తెలపడం మమ్మల్ని నిరాశ పరిచింది. మా ఆత్మరక్షణ హక్కును మాత్రమే మేము వినియోగిం చుకున్నాం. ఆపరేషన్ సిందూర్‌కు దారితీసిన పరిస్థితులను గురించి కొలంబియా అధికారులతో వివరంగా మాట్లాడేందుకు సిద్ధంగా ఉన్నాం. ఈ దేశం కూడా అనేక ఉగ్రదాడులను చూసింది. దాదాపు నాలుగు దశాబ్దాలుగా భారత్ అనేక దాడులను భరించింది. పాకిస్థాన్ తన సైనిక పరికరాలను వారి రక్షణ కోసం కాకుండా.. పక్క దేశాలపై దాడి కోసం వినియోగిస్తోంది. ఉగ్రదాడికి వ్యతిరేకంగా మాత్రమే మా విధానాలు ఉంటాయఅని థరూర్ పేర్కొన్నారు. పహల్గాం దాడి వెనక పాక్ ప్రాయోజిత ఉగ్రవాదం ఉందనడానికి భారత్ వద్ద కచ్చితమైన ఆధారాలున్నాయని థరూర్ వెల్లడించారు. ఈసందర్భంగా పాక్‌లోని మొత్తం రక్షణ పరికరాల్లో 81శాతం చైనా నుంచి అందుతున్నవేనని తెలిపారు. పాక్ తన సైనిక పరికరాలను రక్షణ కోసం కాకుండా.. పక్క దేశాలపై దాడి చేసేందుకు వినియోగిస్తోందని మండిపడ్డారు. ఉగ్రదాడికి వ్యతిరేకంగా మాత్రమే భారత్ విధానాలు ఉంటాయని ఈ సందర్భంగా శశిథరూర్ స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని తాము అంతర్జాతీయ వేదికలపై కూడా ప్రస్తావించనున్నట్లు- థరూర్ వెల్లడించారు. పాకిస్థాన్ సీమాంతర ఉగ్రవాదంపై తాము జరుపుతున్న పోరు గురించి ప్రపంచ దేశాలకు వివరించేందుకు భారత్ మొత్తం ఏడు అఖిలపక్ష దౌత్య బృందాలను ఏర్పాటు చేసిన విషయం విదితమే. భారత పార్లమెంట్ అఖిలపక్ష ప్రతినిధి బృందాలు వివిధ దేశాల్లో పర్యటిస్తున్నాయి. ఇందులో భాగంగా కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ నేతృత్వంలోని బృందం ప్రస్తుతం కొలంబియాలో పర్యటిస్తోంది. ఈ సందర్భంగా థరూర్ అక్కడ మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. కొలంబియా ప్రభుత్వ తీరుపై అసహనం వ్యక్తం చేశారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# మున్సిపల్ కౌన్సిలర్లకు సిపిఐ విన్నపం.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 30:**
నంద్యాల మున్సిపల్ కార్యాలయంలో రేపు జరిగే మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో వీధి కుక్కల సహిత విహారం గురించి దోమల గురించి లేవనెత్తి సమస్య పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ కౌన్సిలర్లకు తెలియజేశారు.

విలేకరుల సమావేశంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి సోమన్న ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు మహిళా సంఘం పట్టణ కన్వీనర్ సుశీలమ్మ నాయకులు రవి పాల్గొన్నారు.




అనంతరం సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో వీధి కుక్కలు పిచ్చి కుక్కలు సైర విహారం చేస్తూ పిల్లలను వృద్ధులను మహిళలను విచక్షణారహితంగా కరుస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్న మున్సిపల్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు,
ఈమధ్య బేతంచర్ల లో ఒక పిల్లవాడిని వీధి కుక్కలు చీల్చి చంపడం జరిగింది.

మన నంద్యాల పట్టణంలో అనేకమార్లు అనేక సంవత్సరాలుగా అన్ని వార్డులలో పిల్లలను మహిళలను విచక్షణారహితంగా కరవడం వారు ప్రభుత్వ హాస్పిటల్ లో చేరి చికిత్స చేయించుకోవడం జరిగింది అయినా ఈ సమస్యపై అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు.

వీధి కుక్కల పిచ్చికుక్కల గురించి ఎన్నిసార్లు మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నాలు చేసి కలెక్టర్ కు మెమొరాండాలు ఇచ్చిన ఫలితం లేదు
అదేవిధంగా పట్టణంలో దోమలు విపరీతంగా వృద్ధి చెంది పట్టణ ప్రజలను కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఇప్పుడు వర్షాలు మొదలైనవి దోమల వల్ల ప్రజలకు డెంగు మలేరియా వంటి సీజన్ వ్యాధులు ప్రభలే ప్రమాదం ఉంది కనుక ఈ సమస్యలపై రేపు మున్సిపాలిటీలో జరిగే మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పట్టణములో ఉన్న వార్డు కౌన్సిలర్లు అందరూ ఈ సమస్యలపై మాట్లాడాలని సిపిఐ పట్టణ సమితిగా కౌన్సిలర్లకు విజ్ఞప్తి చేస్తున్నాం.

# పేదలకు ఇళ్ల స్థలాలు దక్కేంతవరకు ఉద్యమాలు ఆగవు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 30:**
అర్హులైన నిరుపేదలు ఇచ్చిన అర్జీలను సత్వరమే పరిశీలించి ఇళ్ల స్థలాలు కేటాయించి ఇల్లు నిర్మించేందుకు ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని కోరుతూసిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు జూన్ 2 వ తేదీ జిల్లాలోని అన్ని మండలాలో గతంలో ఇచ్చిన అర్జీ దారులతో మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట జరుగు ధర్నాలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు పిలుపునిచ్చారు.పట్టణంలోని సిపిఐ కార్యాలయం నందు జూన్2 వ తేదీ మండల కార్యాలయం ఎదుట జరుగు ధర్నా వాల్ పోస్టులు విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి. ఎస్ బాబా ఫక్రుద్దీన్.సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు. పి సుంకయ్య. మోటారాముడు. సిపిఐ పట్టణ కార్యదర్శి కే.ప్రసాద్ సిపిఐ జిల్లా సమితి సభ్యులు. సంజీవులు ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీదేవి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి సోమన్న ఏఐటియుసి పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు. ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షుడు భూమని శ్రీనివాసులు గోస్పాడు మండల కార్యదర్శి జి. హరినాథ్ సహాయ కార్యదర్శి




జిలాని భాష పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ.. రాష్ట్రంలో అధికారం లో ఉన్న కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల అమలు చేయడంలో భాగంగా ప్రతి పేదవాడికి పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో,3 సెంట్లు ఇచ్చి ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షల రూపాయలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది కానీ సంవత్సర కాలం అయినా అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందారని విమర్శించారు. రాష్ట్ర. జిల్లాలో రెవెన్యూ ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్య కారణంగా ప్రభుత్వ భూములు లక్షలాది ఎకరాలు భూములు భూ కబ్జాల కు గురయి నాని వాటిపై ప్రభుత్వ అధికారులు మౌనం వీడడం లేదని ఇప్పటికైనా ప్రభుత్వ భూములను గుర్తించి ప్రతి పేదవాడికి ఇళ్ల స్థలాలు కేటాయించి ఇల్లు నిర్మించి ఇవ్వాలని లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో భూ పోరాటాల ద్వారా నిర్వహించి ప్రతి పేదవాడికి నివాస స్థలం ఏర్పాటు చేస్తామని జిల్లా వ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాలకే ఇచ్చిన అర్జీ లను పరిశీలించి ఇళ్ల స్థలాలు ఇంటి నిర్మానికి 5 లక్షల రూపాయలు కేటాయించాలని పై నాయకులు డిమాండ్ చేశారు.

# సిఐటియు జెండా 55వ ఆవిర్భావ దినోత్సవం.

**ఆంధ్రప్రగతి డోన్ మే 30:**
కార్మిక వర్గానికి అండ సిఐటియు జెండా అని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి.శివరాం,మండల కార్యదర్శి ఎ.వి.భాస్కర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు నక్కి శ్రీకాంత్,ప్యాపిలి మండల కార్యదర్శి ఎస్.ఎ.చిన్న రహిమాన్ అన్నారు.సిఐటియు 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక కొండపేటలోని డోన్ మోటార్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం దగ్గర జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి సిఐటియు పట్టణ అధ్యక్షులు నక్కి శ్రీకాంత్ అధ్యక్షత వహించగా సిఐటియు మండల కార్యదర్శి భాస్కర్ రెడ్డి జెండా ఆవిష్కరించారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ విశాల భారత కార్మిక వర్గాన్ని ఐక్యం చేసే లక్ష్యంతో.. ఐక్యత – పోరాటం నినాదంతో 1970 మే 30వ తేదీన సిఐటియు (సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్) ఆవిర్భవించిందన్నారు.నాటి నుండి నేటి వరకు అన్ని రంగాలకు సిఐటియు విస్తరించిందని కార్మిక హక్కుల కోసం పోరాడుతూనే ఉద్యోగ,



ఉపాధ్యాయ,ప్రజా సమస్యలు,రైతాంగ సమస్యలు, సామాజిక పోరాటాలకు మద్దతు ఇస్తూ రాజీలేని పోరాటాలు నిర్వహిస్తూ అనేక విజయాలు సాధిస్తూ ముందుకు సాగుతున్నది భారతదేశంలోనే అతి పెద్ద కార్మిక సంఘం సిఐటియు సంఘం అన్నారు.అయితే ప్రస్తుతం దేశాన్ని పరిపాలిస్తున్న నరేంద్ర మోడీ నాయకత్వంలోని మతతత్వ బిజెపి కూటమి ప్రభుత్వం కార్మికులు బ్రిటిష్ కాలం నుండి పోరాడి ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ కార్మిక హక్కులను కాలరాస్తున్నదని మరోవైపు పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే విధానాలతో వారికి అనుకూలమైన నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చి కార్మికులను వారికి నయా బానిసలుగా మార్చే విధానాలు అవలంబిస్తున్నదని దానికి రాష్ట్రంలోని చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని తెలుగుదేశం కూటమి ప్రభుత్వం వంత పాడటం అత్యంత దుర్మార్గమని ఇది పాలకులు ఎన్నికలకు ముందు కార్మికులకు ఇచ్చిన హామీలను విస్మరించి వారికి ద్రోహం చేయడమేనని వారు అన్నారు.ఏది ఏమైనా రానున్న కాలంలో కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను,హక్కులను కాపాడుకునేందుకు సిఐటియు ఆధ్వర్యంలో యావత్ కార్మిక వర్గం ఐక్యమై పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధం కావాలని సిఐటియు అండగా ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మోటార్ వర్కర్స్ యూనియన్ కమిటీ సభ్యులు టి.చంద్రశేఖర్ రెడ్డి,రామబుగ్గడు,ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు శేఖర్,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కుల్లాయప్ప, లారీ,ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రైతులను అవమానపరచడమే.

## -జి సోమన్న జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంధ్ర రైతు సంఘం.

**ఆంధ్ర ప్రగతి బనగానపల్లె మే 30:**
బనగానపల్లి మండలం నందివర్గం గ్రామములో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు ఏసుబ్బారెడ్డికేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించకుండా ప్రవేట్ కంపెనీలకు వత్తాసు పలికే విధంగా రైతులను అవమానపరచడమే అని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు రైయంబకళ్ళు కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు సి2౦50 అమలు చేయాలని రైతు సంఘాలు ఎప్పటినుంచో పోరాడుతున్నాయి.పెరిగిన చెరువుల ధరలు క్రిమి కీటక సంహార మందులు వ్యవసాయ



విత్తనాలు మరియు విద్యుత్ చార్జీలు పెట్రోల్ డీజిల్ ధరలు వివేకాక వ్యవసాయ కూలీల రేట్లు పెరగడం వలన వ్యవసాయం చేయలేకపోతున్నారు. ఎన్నో కష్టాలు పడి రైతన్నలు పండించిన పంటలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను గుర్తించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు పార్లమెంటులో చట్టం తీసుకురావాలని కోరారు. 2025–26 ఖరీఫ్ సీజనకు సంబంధించి వరి తో సహా14 రకాల పంటలకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించడం జరిగింది. అత్యధికంగా పండించే వరి ధాన్యానికి కింటాకు 69 మొక్కజొన్న 175 కందులు 450 మినుములు 400 పెసలు 86 వేరుశనగ 480 పొద్దుతిరుగుడు 441 పత్తి 589 చొప్పున పెంచడం జరిగింది అన్నారు కేంద్ర ప్రభుత్వం పెంచిన ఈ మద్దతు ధరతో రైతులను మరో సారీ మోసం చేసినట్లే అన్నారు.వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు మరోసారి రైతులతో సమావేశం నిర్వహించి రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించాలని అన్నారు.అనంతరం నందివర్గములో నూతన రైతు సంఘం ఏర్పాటు చేయడం జరిగింది కన్వీనర్ గా కే కొండారెడ్డి కో కన్వీనర్ ఎస్ బుజ్జిబాబు కమిటీ సభ్యులుగా ఎస్ రంగస్వామి పల్లె శివ నాగిరెడ్డి పాణ్యం శ్రీనివాసులు జి లక్ష్మయ్య పి చిన్న శిక్షావలి లతో కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.

# జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు మరో మూడు నెలల పొడిగింపు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే 30:**
రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువును మరో 3 నెలల పాటు పొడిగిస్తూ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు ఉత్తర్వులు జారీ చేశారని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ జి. రాజకుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో రెన్యువల్ చేసిన అక్రిడేషన్ కాల పరిమితి మే 31వ తేదీ నాటికి ముగుస్తున్న నేపథ్యంలో మీడియా అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితిని మరో మూడు నెలల పాటు పొడిగిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం మే 31 నాటికి అక్రిడిటేషన్ కార్డులు పనిచేస్తున్న పాత్రికేయులకు మాత్రమే మరో మూడు నెలలు జూన్ 1, 2025 నుండి ఆగష్టు 31, 2025 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గానీ ఏది ముందు జరిగితే అప్పటివరకు ఈ పొడిగింపు సౌకర్యం వర్తిస్తుందని కలెక్టర్ తెలిపారు.



# పేద ముస్లిం వివాహానికి ఆర్థిక సహాయం అందించిన తాటికొండ బుగ్గ రాముడు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 30:** నంద్యాల టౌన్ 38వ వార్డు నందు నివాసం ఉంటున్న పేద ముస్లిం టిడిపి కార్యకర్త కూతురు వివాహానికి ఆర్థిక సహాయం అందజేసిన 38వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర న్యాయ, మైనార్టీ శాఖ మంత్రి ఎన్ ఎండి.ఫరూక్,నంద్యాల జిల్లా ప్రాధన కార్యదర్శి ఎన్ ఎం డి.ఫిరోజ్,రాష్ట్ర యువ నాయకుడు ఎన్ ఎండి.ఫయాజ్ ఆదేశాల మేరకు వార్డు నందు నివాసం ఉంటున్న టీడీపి సీనియర్ కార్యకర్త షేక్ హిమాం హుస్సేన్,షేక్ రహిమున్నిసా ఏకైక కుమార్తె వివాహినికి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది అంతేకాక వార్డు నందు ఎవరి వివాహం జరిగిన వార్డు నందు ఎవరు మరణించిన వారికి ఆర్థిక సహాయం దాదాపుగా 3 సంవత్సరాలుగా చేయడం జరుగుతుంది అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తాటికొండ మహేష్ బాబు,చిన్న రాముడు,మోజస్,హాజీ వలి,చెన్నయ్య తదితర టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగంపై అప్రమత్తంగా ఉండండి.

## -విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి.

**ఆంధ్ర ప్రగతి మహానంది మే 30:**
వాయు బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడం కారణంగా వర్షాలు కురుస్తాయని, విద్యుత్ వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని మండల విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. మహానంది మండలంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా మీ దగ్గరలో కాని,మీ ఇంటిలో కాని ఎలాంటి విద్యుత్ పరికరాలను ఆరుబయట కరెంటు స్తంభాలను,తడి చేతితో తాకవద్దని తెలిపారు.రైతులు వర్షాల వల్ల పంటపొలాల్లో విద్యుత్ మోటార్లు నీటిలో మునిగి ఉంటాయని, స్టార్టర్ బాక్సులు తడిసి ఉంటాయని, రైతులు వాటిని ముట్టుకునే ప్రయత్నం చేయరాదన్నారు. పశువులను మేపేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని,విద్యుత్ స్తంభాలకు కట్టరాదని, ఇంట్లో బట్టలను అరేసుకోవడానికి విద్యుత్తు తీగలను వాడరాదని తెలిపారు.ఉరుములు, పిడుగులు సంభవించినప్పుడు విద్యుత్ లైన్స్ క్రింద ఉండరాదని,మీ కనుచూపు మేర ఎక్కడైనా విద్యుత్ తీగలు తెగిపడిన వెంటనే మీ ఏరియా కరెంటు ఆఫీసుకి కాని,మీ యొక్క లైన్ మెన్ కు సమాచారం అందించి ప్రమాదాలను నివారించేందుకు సహకరించాలని తెలిపారు. అప్రమత్తంగా లేకపోతే విద్యుదాఘాతానికి గురయ్యే ప్రమాదం ఉందని, విద్యుత్తు సమస్యలుంటే వెంటనే సంబంధిత సిబ్బంది దృష్టికి తీసుకురావాలని విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి కోరారు.



# నందవరం చౌడేశ్వరి దేవి ఆలయంలో మంత్రి ప్రత్యేక పూజలు



**బనగానపల్లె, :మే30 ఆంధ్ర ప్రగతి:** బనగానపల్లె నియోజకవర్గంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం నందవరం చౌడేశ్వరిదేవి అమ్మవారి ఆలయ సమీపంలో మూడు కోట్ల వ్యయంతో తలపెట్టిన కళ్యాణమండపంకు నేడు భూమి పూజ చేసిన రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులుమౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిఈ సందర్భంగా నందవరం చౌడేశ్వరి దేవి అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించిన మంత్రి ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కామేశ్వరమ్మ, ఆలయ చైర్మన్ పివి కుమార్ రెడ్డి, కూటమి నేతలు, గ్రామ ప్రజల అనంతరం నందవరం గ్రామం గొల్లపేటలో 60 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిఈ సందర్భంగా నందవరం గ్రామ ప్రజలతో మమేకమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు

## ఇల్లు లేని పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి.



**ఆంధ్రప్రగతి నంద్యాల మే 30:** నంద్యాల పట్టణంలోని ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని దశల వారి ఆందోళనలో భాగంగా జూన్ 2వ తారీకు నంద్యాలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కె రామకృష్ణ వచ్చి ఇంటి స్థలాలకు అర్జీలు పెట్టిన వారి తరఫున అధికారులతో మాట్లాడడం జరుగుతుంది. కనుక అర్జీదారులు అందరూ జూన్ రెండవ తారీకు ఉదయం 10 గంటలకు టేక్కే మార్కెట్ యార్డ్ దగ్గరికి రావాలని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ సుంకులమ్మ వీధి అర్జీదారుల తో రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి సోమన్న ఏకలవ్య నగర్ అర్జిదారులతో ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు ఆచార్య కాలనీ అర్జీదారులతో మహిళా సమాఖ్య పట్టణ కన్వీనర్ సుశీలమ్మ మారుతీ నగర్ అర్జిదారులతో సమావేశాలు ఏర్పాటు చేసి చెప్పడం జరిగిందని అన్నారు.

## సచివాలయం ఉద్యోగులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు.

**-రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రామచంద్ర , ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ఎల్లన్న.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా మే 30:**రీజనల్ డైరెక్టర్ విశ్వనాథ్ ని కలవడం జరిగింది. నాలుగు జిల్లాల పరిధిలో( అనంతపూర్, కర్నూల్, కడప, చిత్తూర్) పనిచేస్తున్న సచివాలయం ఉద్యోగుల సమస్యల మీద మాట్లాడడం జరిగింది. సర్వేలు పేరుతో తీవ్ర వేధింపుల వల్ల ఉద్యోగులు తీవ్రమైన అనారోగ్య సమస్యలకు గురవుతున్నరు. ఉద్యోగులు సమస్యలను ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలి. శానిటేషన్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీలకు ప్రభుత్వం కల్పించిన రెస్ట్ అవర్స్ లో కూడా హౌస్ సర్వేలు, ప్లాస్టిక్ రైడింగ్ లు, ఆఫీస్ మీటింగ్ లు, టెలికాన్ఫరెన్స్ లు, వీడియో కాన్ఫరెన్స్ లు, పేరుతో రోజుకు 12 గంటలు బలవంతంగా ,బెదిరించి పని చేయించడం వల్ల గత 4 నెలలుగా తీవ్ర అనారోగ్య సమస్యలకు అవుతున్నారు, మహిళ ఉద్యోగులు నరకయాతన పడుతున్నారు. అనంతపురం కమిషనర్ బాలస్వామి సెలవు చీటీ ముఖానికి కొట్టి కలెక్టర్ నీ ఆడుకో పో అంటూ వేధింపులకు గురి చేస్తున్నాడు.చాలామందికి ఈ ఎల్ శాలరీలు, స్టడీ లీవులు, ఇంక్రిమెంట్లు,NOC లు 5 నెలలుగా పెండింగ్లో ఉన్న పట్టించుకోవడం లేదు . సచివాలయం ఉద్యోగులకు ప్లాస్టిక్ రైడింగ్ పేరుతో రోజుకి 20,000 వసూలు చేయాలని టార్గెట్ రీచ్ కాలేనీ వాళ్ళకి శోకస్ నోటీసులు, సస్పెండ్లు , పేరుతో బెదిరించడం సమంజసం కాదు.అనంతపురం జిల్లా సచివాలయం ఉద్యోగులను కడప జిల్లాలో ప్రాపర్టీ టాక్స్ సర్వేలు ,రికవరీ కోసం అనంతపురం సచివాలయం ఉద్యోగులను వేయడం భావ్యం కాదు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు రామాంజనేయులు, ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేష్, అనంతపురం జిల్లా అధ్యక్షుడు ముత్యాల రాజ్, సత్య సాయి జిల్లా అధ్యక్షుడు ఆదినారాయణ, జిల్లా కార్యదర్శి తిప్పేస్వామి, మైనార్టీ సెల్ మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విజ్ఞాన వినోదాన్ని అందించిన

# బాల అకాడమీ వేసవి శిబిరం.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 30:**

బాల అకాడమీ వేసవికాలం సెలవులలో విజ్ఞానంతో పాటు వినోదాన్ని అందించి విద్యార్థులలో సృజనాత్మకత శక్తిని పెంచాలని సదుద్దేశంతో బాల అకాడమీ మే 2న ప్రారంభించిన వేసవి శిబిరం లో ఎంతో మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సామాన్య ప్రతిభగల విద్యార్థులకు పాఠ్యాంశాల పట్ల అవగాహన కలిగి, పరీక్షలలో మంచి మార్కులు సాధించే సామర్థ్యాన్ని పెంచేలా బాల అకాడమీ బేసిక్ క్లాస్ తరగతులు, చేతివ్రాత ను అద్భుతంగా రాసేలా చక్కటి చేతివ్రాత తరగతులు, వివేకంతో ఎత్తుకు పై ఎత్తు వేయగలగే ఆలోచన శక్తిని పెంచేలా బాల అకాడమీ చదరంగం ఆటలో శిక్షణ, క్రమశిక్షణ, ఏకాగ్రత పెంచే విధానాలతో బాల అకాడమీ యోగా, ఉత్సాహాన్ని నింపేలా డాన్స్ తరగతులు, విజ్ఞానంతో పాటు వినోదాన్ని , సరదాను పంచే సరికొత్త ఆటలు, బౌలింగ్ బ్యాటింగ్ వంటి వాటిలో సరికొత్త మెలకువలను అందిస్తూ బాల అకాడమీ క్రికెట్ శిక్షణా తరగతులు నిర్వహించి విద్యార్థులకు ,ఉపాధ్యాయులు చక్కటి ప్రోత్సాహాన్ని, ఉత్సాహాన్ని అందించారు. ఈ కార్యక్రమం దిగ్విజయంగా మే




30న పూర్తయిన సందర్భంగా బాల అకాడమీ ప్రిన్సిపల్ మేడం మాధవీవీ లత గారు విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలను అందించి ప్రోత్సహించి విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరంలో నేర్చుకున్న విషయలను భావిష్యతులో మంచి ఫలితాలు సాధించడానికి ఎంతగానో దోహద పడుతుంది అని చదువుతో పాటు యోగ వారి నిత్యజీవితంలో భాగం చేసుకోవడం వల్ల మంచి ఆరోగ్యంతో పాటు క్రమశిక్షణతో కూడిన జీవన విదానం అలవడుతుంది అని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది. ఇలాంటి శిక్షణ తరగతులు నేటి తరం పిల్లలకు చాలా అవసరం అని వీటి వల్ల పిల్లలను సోషల్ మీడియా నుండి దూరంగా ఉంచుతూ చక్కటి ప్రకృతి మధ్యలో బాల అకాడమీ వేసవి శిక్షణ తరగతులను నిర్వహించిన%శీ%దుకు తల్లిదండ్రులు వారి ఆనందాన్ని పంచుకున్నారు అని తెలియజేశారు.

## ఇంటి పన్నుల పెంపు సర్వేను వెంటనే నిలిపివేయాలి.

**ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు మే 30:**

ఇంటి పన్నుల పెంపు కోసం రాష్ట్రంలో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సర్వేను తక్షణమే నిలుపుదల చేయాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, డిమాండ్ చేశారు. శుక్రవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం సందర్భంగా ఇంటి పన్నులు పెంచుతూ చేస్తున్న రీ సర్వే ను వెంటనే ఆపాలని మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు కి చైర్మన్ కుమారి మారుఫ్,ఆసియా కి సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏ.రణధీర్,మాట్లాడుతూ పన్నుల పెంపు కోసం రాష్ట్రంలోని 123 కార్పొరేషన్ లో మున్సిపాలిటీలో నిర్వహించే సర్వేను చట్ట విరుద్ధమైన ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత ఏప్రిల్ నుంచి పెంచాలనుకున్న 15% పనులు తగ్గించాలని అనధికార కట్టడాల పేరుతో పేద తరగతి ప్రజల ఇళ్లపై 25 శాతం నుంచి 100% వరకు పెనాల్టీ విధింపు నిబంధనలను ఆపాలని కోరారు. టిడిపి కూటమి ప్రభుత్వం ఈ ఏడాది కాలంలో రాష్ట్ర ప్రజలపై రూ 15485 కోట్ల విద్యుత్ బదులు తో పాటు, పెంచబోయే రు :1500 కోట్ల ఆస్తి పన్నుల బారాలపై ఈనెల 27 నుంచి జరుగుతున్న మహానాడులో ప్రజలపై బాణాలు పడకుండా రద్దు



చేస్తూ తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోడీ ఒత్తిడి మేరకు గత వైసీపీ ప్రభుత్వ దారిలోనే టిడిపి కూటమి ప్రభుత్వం ప్రయాణిస్తూ విద్యుత్ ఛార్జీలతో పాటు ఇటు ఇంటి పన్నుల బాదులకు పూను కుందని విమర్శించారు. వచ్చే జూన్ నాటికి పన్నులు పెంచి వసూలు చేయకపోతే కమిషనర్లదే బాధ్యత అంటూ మున్సిపల్ శాఖ మంత్రి ఇప్పటికే హెూమం జారీ చేశారని అన్నారు పన్నుల భారాలకు వ్యతిరేకంగా ప్రజలను కలుపుకొని ప్రజా ప్రతినిధులపై ఒత్తిడి తీసుకొచ్చి ఆందోళన సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఉధృతం చేస్తామని వారన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ రమేష్ బాబు, చైర్మన్ కుమారి మారుఫ్ ఆసియా గారు మాట్లాడుతూ స్లం ఏరియాలలో వసూలు చేయము అని అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు డి రామ్ నాయక్, వీరన్న, నాయకులు ఏ కిరణ్,సామేలు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ అభ్యర్థుల విజ్ఞప్తులపై ఏపీ సర్కారు సానుకూల స్పందన...

**అభ్యర్థుల విజ్ఞప్తుల పరిశీలన అనంతరం ప్రభుత్వ నిర్ణయాలు వెల్లడి**

**ఓసీ అభ్యర్థుల వయోపరిమితి 44 ఏళ్లకు పెంపు, ఇతరులకు నిబంధనల మేరకు సడలింపు**

**ప్రిపరేషన్‌కు తగిన సమయం, టెట్ అవకాశాలు కల్పించామని ప్రభుత్వ స్పష్టీకరణ**

**విద్యా సంవత్సరం నష్టపోకుండా ఉండేందుకే సకాలంలో నియామకాలు**

అమరావతి**మే30 ఆంధ్ర ప్రగతి:**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మెగా డీఎస్సీ-2025 నిర్వహణకు సమగ్ర ఏర్పాట్లు చేస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు గత ఏడాది జూన్ 13న బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఈ మెగా డీఎస్సీ ఫైలుపై తొలి సంతకం చేసిన విషయం తెలిసిందే. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పర్యవేక్షణలో రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ప్రభుత్వం చురుగ్గా చర్యలు చేపట్టింది. అక్టోబర్‌లో టెట్ నిర్వహించిన అనంతరం, మెగా డీఎస్సీ-2025 పరీక్షలను జూన్ 6 నుంచి ఆన్‌లైన్ విధానంలో నిర్వహించడానికి విస్తృత ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ క్రమంలో డీఎస్సీ అభ్యర్థుల నుంచి వచ్చిన పలు విజ్ఞప్తులను ప్రభుత్వం క్షుణ్ణంగా పరిశీలించి, వారికి నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకుంది.

మెగా డీఎస్సీకి సంబంధించి అభ్యర్థుల నుంచి ప్రధానంగా ఐదు అంశాలపై ప్రభుత్వానికి విన్నపాలు అందాయి. వీటిపై ప్రభుత్వం సమగ్రంగా పరిశీలించి, అభ్యర్థులకు నష్టం జరగకుండా స్పష్టమైన వివరణ ఇచ్చింది.

**1. డీఎస్సీ పరీక్షకు 90 రోజుల సమయం కావాలన్న అభ్యర్థన**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2024 జూన్ 13న బాధ్యతలు చేపట్టిన వెంటనే మెగా డీఎస్సీ నియామక ప్రక్రియకు శ్రీకారం చుట్టారని, 16,347




పోస్టుల భర్తీకి జీ.ఓ.ఎం.ఎస్.నెం.27 జారీ చేశారని ప్రభుత్వం గుర్తు చేసింది. అంతకుముందు, 2024 ఫిబ్రవరిలో ఏపీ టెట్ పరీక్ష జరిగిందని, కొత్తగా అర్హత సాధించిన వారికి అవకాశం కల్పించడంతో పాటు, టెట్ స్కోర్ మెరుగుపరుచుకోవాలనుకునే వారి విజ్ఞప్తి మేరకు జూలైలో మరోసారి టెట్ నోటిఫికేషన్ ఇచ్చి, 2024 అక్టోబరులో పరీక్షలు నిర్వహించామని తెలిపింది. ఆ తర్వాత, అభ్యర్థుల సౌలభ్యం కోసం మెగా డీఎస్సీ సిలబస్‌ను 2024 నవంబరులోనే అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామని, తద్వారా ప్రిపరేషన్‌కు ఆరు నెలలకు పైగా సమయం లభించిందని ప్రభుత్వం పేర్కొంది.

విద్యా సంవత్సరం జూన్‌లో ప్రారంభమవుతున్నందున, పరీక్షకు 90 రోజులు లేదా అంతకంటే ఎక్కువ సమయం ఇస్తే, కొత్త టీచర్లు సంవత్సరం మధ్యలో చేరాల్సి వస్తుందని, దీనివల్ల విద్యార్థులు 4-5 నెలల పాఠ్యాంశాలను కోల్పోయి, వారి అభ్యాసంపై ప్రతికూల ప్రభావం పడుతుందని వివరించింది. నియామకాల జాప్యం దాదాపు 2.45 లక్షల మంది అభ్యర్థులపైనా ప్రభావం చూపుతుందని, కాబట్టి ప్రిపరేషన్‌కు తగిన సమయం ఇవ్వలేదన్న వాదన సరికాదని ప్రభుత్వం స్పష్టం చేసింది.

**2. ఒక జిల్లాకు ఒకే ప్రశ్నాపత్రం విధానం అమలు చేయాలన్న డిమాండ్**

మెగా డీఎస్సీకి 26 జిల్లాల నుంచి లక్షలాది మంది అభ్యర్థులు హాజరవుతారని, కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) విధానం ద్వారా ఇంత పెద్ద ఎత్తున పరీక్షలు నిర్వహించడంలో నిష్పాక్షికత, భద్రత, ప్రామాణీకరణ సాధ్యమవుతుందని ప్రభుత్వం తెలిపింది. ఈ విధానం పేపర్ లీకేజీలు, మానవ తప్పిదాలను నివారిస్తుందని, రియల్ టైమ్ డేటా సేకరణ, మూల్యాంకనం కూడా సులభతరం అవుతుందని పేర్కొంది. జాతీయ స్థాయి పద్ధతులు, లాజిస్టికల్, ఆపరేషనల్, నిష్పాక్షికతకు సంబంధించిన అంశాలను పరిగణనలోకి తీసుకునే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. డీఎస్సీ-2018, స్పెషల్ డీఎస్సీ-2019లలో కూడా ఇదే విధానాన్ని అనుసరించామని, న్యాయస్థానాలు కూడా నార్మలైజేషన్ విధానాన్ని సమర్థించాయని గుర్తు చేసింది.

**3. ఓసీ అభ్యర్థులకు వయోపరిమితి సడలింపు కోరిక**


గత ఏడేళ్లలో డీఎస్సీ నిర్వహించకపోవడం, వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం, ఓసీ అభ్యర్థుల గరిష్ట వయోపరిమితిని 42 నుంచి 44 సంవత్సరాలకు సడలించినట్లు ప్రకటించింది. రిజర్వ్‌డ్ కేటగిరీల అభ్యర్థులకు నిబంధనల ప్రకారం ఎస్సీ/ఎస్టీ/బీసీలకు 49 సంవత్సరాలు, దివ్యాంగులకు 54 సంవత్సరాలుగా వయోపరిమితి ఉంటుందని తెలిపింది.

**4. టెట్ నిర్వహించకుండా నేరుగా మెగా డీఎస్సీకి వెళు_న్నారన్న ఆరోపణ**

దేశంలో ఉపాధ్యాయుడు కావాలంటే టెట్ పరీక్షలో అర్హత సాధించడం తప్పనిసరని, ఎన్‌సీటీఈ నిబంధనల ప్రకారం టెట్‌ను కనీసం ఏడాదికి ఒకసారి నిర్వహించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు 2024 ఫిబ్రవరిలో ఏపీ టెట్ నిర్వహించామని, అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు అక్టోబర్ 2024లో మరోసారి ఏపీ టెట్ నిర్వహించామని తెలిపింది. అదనంగా, ఎన్‌సీటీఈ నిర్వహించిన సెంట్రల్ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (సీటెట్)లో అర్హత సాధించిన అభ్యర్థులు కూడా ఏపీ టీచర్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ (టీఆర్‌టీ)కి అర్హులేనని, సీటెట్ పరీక్ష కూడా తాజాగా డిసెంబర్ 2024లో జరిగిందని వివరించింది. కాబట్టి, టెట్ పరీక్ష నిర్వహించకుండా డీఎస్సీ నిర్వహిస్తున్నారనే వాదనలో వాస్తవం లేదని ప్రభుత్వం పేర్కొంది.

## ఒకే విడతలో నీట్ ప్రవేశ పరీక్ష

**సుప్రీం ఆదేశాలు జారీ**





న్యూఢిల్లీ,**మే30 ఆంధ్ర ప్రగతి:** నీట్ పీజీ 25 ప్రవేశ పరీక్ష విషయంలో సుప్రీం కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఒకే షిఫ్ట్‌లో పరీక్ష నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చింది. ఈ ప్రవేశ పరీక్షను జూన్ 15న రెండు విడతల్లో నిర్వహించి, జులై 15 న ఫలితాలు విడుదల చేస్తామని నేషనల్ ఎగ్జామినేషన్ బోర్డు ( ఎన్‌ఈబీ) ప్రకటించిన నేపథ్యంలో ఈ ఆదేశాలు వచ్చాయి. పరీక్షను రెండు విడతల్లో నిర్వహించడం వల్ల ప్రశ్నల క్లిష్టత స్థాయి మారి కొందరు విద్యార్థులు నష్టపోయే అవకాశం ఉందని ఎన్‌ఈబీ నిర్ణయంపై ఆందోళన వ్యక్తమైంది.

అందుకే దానిని ఒకే విడతలో నిర్వహించేలా బోర్డ్‌ను ఆదేశించాలని కోరుతూ సుప్రీం లో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వాటిపై విచారణ జరిపిన కోర్టు ఈ ఆదేశాలు ఇచ్చింది. అయితే ఒకే షిఫ్ట్‌లో పరీక్ష నిర్వహణ కోసం కేంద్రాలు ,సమయం సరిపోదంటూ ఎన్‌ఈబీ వినిపించిన వాదనను సుప్రీం తోసిపుచ్చింది. జూన్ 15న పరీక్ష నిర్వహణ కోసం ఏర్పాట్లు- చేసేందుకు తగిన సమయం ఉందని వ్యాఖ్యానించింది.

## రాష్ట్రపతి విశాఖ పర్యటనకు పటిష్ఠ ఏర్పాట్లు

**అధికారులకు సీఎస్ ఆదేశం**



అమరావతి,**మే30 ఆంధ్ర ప్రగతి:** మే 30 జూన్ 10న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము విశాఖపట్నంలో జరిగే కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం మొదటి స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఏర్పాట్లపై సీఎస్ విజయానంద్ శుక్రవారం వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. సీఎస్ మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్న మినిట్ టు మినిట్ ప్రోగ్రామ్ ప్రకారం జూన్ 10వ తేదీ ఉదయం 11.30 గంటలకు రాష్ట్రపతి విమానంలో విశాఖపట్నం చేరుకుంటారని, మధ్యాహ్నం 3 గంటల వరకూ స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని, ఆ తర్వాత 3.20 గంటలకు విమానంలో ఝార?ండ్ రాష్ట్ర పర్యటనకు వెళతారని పేర్కొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# పురస్కారాల పండుగ

## 2014-23 కాలానికిగద్దర్ అవార్డులను ప్రకటించిన కమిటీ

- ప్రజాకవి కాళోజీకి స్పెషల్ జ్యూరీ అవార్డు
- బాలకృష్ణకు ఎన్‌టిఆర్ జాతీయ పురస్కారం
- మణిరత్నానికి పైడి జయరాజ్ అవార్డు
- అట్లూరి పూర్ణచందర్‌రావుకు నాగిరెడ్డిచక్రపాణిఅవార్డు
- సుకుమార్‌కు బిఎన్‌రెడ్డి పురస్కారం
- విజయ్‌దేవరకొండకు కాంతారావు అవార్డు
- రాజమౌళిబాహుబలి2, ఆర్‌ఆర్‌ఆర్‌లు ఉత్తమ చిత్రాలుగాఎంపిక



హైదరాబాద్:**మే30 ఆంధ్ర ప్రగతి:**
తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గద్దర్ అవార్డులను 2024 ఏడాదిగాను గురువారం ప్రకటించిన విషయం తెలిసిందే. శుక్రవారం 2014 నుంచి 2023 వరకు విడుదలైన సినిమాలకు గద్దర్ అవార్డులను ప్రకటించారు. ఏడాదికి మూడు చొప్పున ఉత్తమ చిత్రాలను అవార్డులకు ఎంపికచేశారు. ఈ మేరకు సినీ నటుడు, జ్యూరీ ఛైర్మన్ మురళీమోహన్ మీడియా సమావేశాన్ని ఏర్పాటుచేసి చిత్రాల పేర్లను తెలియజేశారు. ఎఫ్‌డిసి ఛైర్మన్, నిర్మాత దిల్‌రాజుతో కలిసి ఆయన గద్దర్ అవార్డులను ప్రకటించారు. 2014 జూన్ 2 తర్వాత సెన్సార్ అయిన సినిమాల నుంచి డిసెంబర్ 2023 వరకు వచ్చిన చిత్రాలను పరిగణనలోకి తీసుకున్నట్లు మురళీ మోహన్ వెల్లడించారు. వాటితో పాటు స్పెషల్ జ్యూరీ అవార్డు, ఆరు ప్రత్యేక అవార్డులు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంలో ఇచ్చిన ఎన్టీఆర్ జాతీయ అవార్డు, రఘుపతి వెంకయ్య, బి.ఎన్. రెడ్డి, నాగిరెడ్డి- %-% చక్రపాణి అవార్డులతో పాటు అదనంగా పైడి జయరాజ్, కాంతారావు పేర్లతోనూ అవార్డులను మీడియా సమక్షంలో జ్యూరీ చైర్మన్ మురళీ మోహన్ ప్రకటించారు.ఈ సందర్భంగా ప్రజాకవి కాళోజీకి స్పెషల్ జ్యూరీ అవార్డు, నందమూరి బాలకృష్ణకు ఎన్టీఆర్ నేషనల్ ఫిల్మ్ అవార్డు, దర్శకుడు మణిరత్నంకు పైడి జయరాజ్ ఫిల్మ్ అవార్డు, దర్శకుడు సుకుమార్‌కు బీఎన్‌రెడ్డి ఫిల్మ్ అవార్డు, నిర్మాత అట్లూరి పూర్ణచంద్రరావుకు నాగిరెడ్డి %-% చక్రపాణి ఫిల్మ్ అవార్డు, నటుడు విజయ్ దేవరకొండకు కాంతారావు ఫిల్మ్ అవార్డు, రచయిత యండమూరి వీరేంద్రనాథ్‌కు రఘుపతి వెంకయ్య ఫిల్మ్ అవార్డును ప్రకటించారు. ఇదిలాఉండగా 2014 నుంచి 2023 వరకు ప్రకటించిన ప్రథమ ఉత్తమ చిత్రాల్లో అనుష్క నటించిన రుద్రమదేవి, రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన బాహుబలి 2, ఆర్‌ఆర్‌ఆర్, అలనాటి ఉత్తమ నటి సావిత్రి జీవితంపై తెరకెక్కిన మహానటి, మహేష్‌బాబు నటించిన మహర్షి, అల్లు అర్జున్ హీరోగా చేసిన అల వైకుంఠపురంలో, తెలంగాణ నేపథ్యంలో రూపుదిద్దుకున్న బలగం వంటి బ్లాక్‌బస్టర్ మూవీస్ ఉన్నాయి. ఈ జాబితాలో నిలిచిన చిత్రాలు తెలుగు సినీ పరిశ్రమలో వచ్చిన అత్యుత్తమ సృజనాత్మకతకు, సాంకేతిక విలువలకు అద్దం పడుతున్నాయి. ఇక తెలుగు సినిమాలకు వివిధ విభాగాలలో 2024 గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డులను తెలంగాణ ప్రభుత్వం ప్రకటించడం పట్ల తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ సంతోషం వ్యక్తం చేసింది.

# బుడమేరుకు గండ్లు పడిన ప్రాంతంలో మంత్రి నిమ్మల పర్యటన..

### అధికారులకు కీలక ఆదేశాలు

**గతేడాది బుడమేరు వరదలతో విజయవాడ అతలాకుతలం**
**సింగ్ నగర్ వాసుల్లో ఇంకా వీడని వరద భయం**
**గత చేదు అనుభవంతో అప్రమత్తంగా ఉన్న ప్రభుత్వం**

**మే30 ఆంధ్ర ప్రగతి:**



గత ఏడాది ముంచెత్తిన బుడమేరు వరదల తాలూకు చేదు జ్ఞాపకాలు విజయవాడ నగర ప్రజలను ఇంకా వెంటాడుతూనే ఉన్నాయి. గత సంవత్సరం కురిసిన కుండపోత వర్షాలకు బుడమేరు వాగుకు గండ్లు పడటంతో విజయవాడలోని అనేక ప్రాంతాలు, ముఖ్యంగా సింగ్ నగర్, చుట్టుపక్కల కాలనీలు నీట మునిగిన సంగతి విదితమే. లక్షలాది మంది నిరాశ్రయులై, పునరావాస కేంద్రాలలో తలదాచుకోవాల్సి వచ్చింది. ఆనాటి కష్టాలను తలుచుకుంటే ఇప్పటికీ స్థానికులు వణికిపోతున్నారు. భవిష్యత్తులో అలాంటి ఉపద్రవాన్ని ఎదుర్కొనే శక్తి తమకు లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆ భయానక పరిస్థితులు పునరావృతం కాకుండా ఉండేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపడుతోంది. బుడమేరుకు పడిన మూడు ప్రధాన గండ్లను అత్యవసరంగా పూడ్చివేసి, వాటిని కలుపుతూ శాశ్వత పరిష్కారంగా రూ.23 కోట్ల వ్యయంతో కాంక్రీట్ గోడ (సీసీ వాల్) నిర్మాణ పనులను ప్రభుత్వం చేపట్టింది. మంత్రి నిమ్మల రామానాయుడు ఈ నిర్మాణ పనుల పురోగతిని నిశితంగా పరిశీలించారు. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ వద్దని, వర్షాకాలం ప్రారంభమయ్యే లోగానే నిర్మాణం పూర్తి చేయాలని కాంట్రాక్టర్లు, అధికారులను ఆయన గట్టిగా ఆదేశించారు. పనులు వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తిచేయడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పటిష్టమైన గోడ నిర్మాణం పూర్తయితే, భవిష్యత్తులో బుడమేరు వరదల నుంచి విజయవాడ నగరానికి రక్షణ లభిస్తుందని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# జూన్‌లో బ్యాంకులకు 12 రోజులు సెలవులు

హైదరాబాద్:**మే30 ఆంధ్ర ప్రగతి:**
రేపటి నుంచి జూన్ ప్రారంభం కానుంది. ఈ నెలలో వివిధ రాష్ట్రాలు, నగరాల్లో మొత్తం 12 రోజులు బ్యాంకులకు సెలవు ఉన్నాయి. 5 ఆదివారాలు, రెండో, నాలుగో శనివారాలతో పాటు వివిధ ప్రదేశాలలో 5 రోజులు బ్యాంకులు మూసివేయనున్నారు. జూన్ నెల సెలవులతో ప్రారంభమవుతుంది. జూన్ 1 ఆదివారం సెలవు ఉంది. బ్యాంకు సెలవులు ఉన్నప్పటికీ ఆన్‌లైన్ బ్యాంకింగ్, ఎటిఎం ద్వారా డబ్బు లావాదేవీలు చేయవచ్చు లేదా ఇతర పనులు చేసుకోవచ్చు.ఈ సౌకర్యాలు బ్యాంకు సెలవుల వల్ల ప్రభావితం కావు. కేరళలో జూన్ 6 నుండి 8 వరకు వరుసగా 3 రోజులు బ్యాంకులలో ఎటువంటి లావాదేవీలు ఉండవు. జూన్ 6న ఈద్-ఉల్-అజా, జూన్ 7న బక్రీద్, జూన్ 8న ఆదివారం కారణంగా బ్యాంకులు మూసివేస్తారు. ఒడిశా-, మణిపూర్‌లో జూన్ 27 నుండి 29 వరకు, మిజోరంలో జూన్ 28 నుండి 30 వరకు బ్యాంకులు వరుసగా మూడు రోజులు మూసివేయనున్నారు.

# ధూమపానం మానుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

### -సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.

**ఆంధ్ర ప్రగతి డోన్ మే 30:** పొగాకుతో నేడు ఎన్నో అనారోగ్యాలు సంభవిస్తున్నాయి. సిగరెట్ తాగడం వల్ల గుండె, ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులతో పాటు క్యాన్సర్, డయాబెటిస్, ఆస్టియోపొరోసిస్ వంటి వ్యాధులు వస్తున్నాయి. ఆస్తమా రావడానికి సిగరెట్ తాగడం కూడా ఒక కారణం. దీంతో పాటు పొగాకుతో కూడిన గుట్కా కూడా మనిషికి ప్రాణాంతకంగా మారుతోంది. కావున పొగాకు మూలంగా సంభవించే వ్యాధులపట్ల చైతన్యం కలిగించేందుకు ప్రతి ఏటా మే 31న 'వరల్డ్ నో టొబాకో డే'ను నిర్వహిస్తున్నారని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు.సమాజంలో స్వచ్చంద సంస్థలు, ప్రభుత్వ ప్రజా సంఘాలు,అన్ని పాఠశాలలు ఆ రోజు స్వచ్ఛందముగా ర్యాలీలు , సభలు , సమావేశాలు జరిపి ధూమపానము వలన జరిగే నష్టాలను ప్రజలకు తెలియజేయడం జరుగుతుంది. ధూమపానం చేసేవారికన్నా ఆ వ్యక్తి చుట్టుపక్కలనున్న వ్యక్తుల ఆరోగ్యంపై పొగ ప్రభావం తీవ్రంగా ఉంటుందని ఆరోగ్య నిపుణులు



పి. మహమ్మద్ రఫి,సామాజిక కార్యకర్త ,డోన్

తెలియజేస్తున్నారని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు.


**ధూమ పానము వలన కలిగే అనర్థాలు:**
నోటి క్యాన్సర్, దంతవ్యాధులు, క్షయ వ్యాధి , ఊపిరితిత్తుల క్యాన్సర్, ఉదరకోస వ్యాధులు, అల్సర్ , గ్యాస్ ట్రబుల్ , ఉదరకోస క్యాన్సర్ మొదలగు వ్యాధులు వస్తాయి. అలాగే సిగరెట్టు, బీడీ, చుట్ట, పొగాకు వంటి పదార్థాలు తాత్కాలిక ఆనందాన్ని కలిగిస్తున్నా అధికశాతం నష్టాన్ని కలిగిస్తున్నాయి.
గుండెజబ్బులకు, రక్తం గడ్డకట్టి వచ్చే పక్షవాతం వంటి వ్యాధులకు, ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు కారణమయ్యే ధూమపానమును పూర్తిస్థాయిలో అరికట్టాల్సిన అవసరం ఉన్నదని వైద్యనిపుణులు తెలియజేస్తున్నారని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు
బహిరంగ ప్రదేశాల్లో, పాఠశాలల పరిసరాల్లో పొగతాగడంపై నిషేధం, 18 ఏళ్లలోపు వారికి పొగాకు ఉత్పత్తులు అమ్మకుండా చూడటం వంటి అంశాల పై అవగాహణ అవసరం.ధూమపానం చేసే వారి ఇండ్లలోవున్న పిల్లలకు ఊపిరితిత్తుల సమస్యలు తలెత్తుతాయి. పొగ వలన వారిలో వ్యాధి నిరోధక సమస్యలు ఉత్పన్నమౌతాయి. కావున తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలతో వారి పిల్లల ఆరోగ్యాలను కాపాడుకోవాలని సామాజిక వేత్త డోన్ పి.మహమ్మద్ రఫి సూచించారు.

# టీడీపీ మహానాడు ప్రతి పార్టీకి ఒక అసలైన కేస్ స్టడీ..!

### -లక్షలాది మందితో ఈ క్రమశిక్షణ నిజంగా సాధ్యమా.?



**ఆంధ్ర ప్రగతిని కడప మే 30:**



ఇది కేవలం ఒక రాజకీయ సభ కాదు, నిశితమైన నిర్వహణకు, తిరుగులేని క్రమశిక్షణకు ఒక సజీవ కేస్ స్టడీ. లక్షలాది మందితో, ఏ ఆటంకం లేకుండా, పదే పదే ఇలాంటి సభలను విజయవంతంగా నిర్వహించడం గురించి మనం మాట్లాడుకుంటున్నాం. తెలుగుదేశం మహానాడు వెనుక అపారమైన అనుభవం మరియు అద్భుతమైన ఖచ్చితత్వం నిజంగా అబ్బురపరుస్తాయి. సంవత్సరాలుగా లక్షల మందికి ఎలాంటి ఇబ్బంది లేకుండా హాజరయ్యేలా చేయడం దాని ప్రత్యేకత.ఒకటి ఆలోచించాలి వైసీపీ లేదా మరే ఇతర పార్టీ అయినా ఈ స్థాయిని పునరావృతం చేయగలదా? ఇంత క్రమశిక్షణతో కూడిన సభను వారు నిజంగా నిర్వహించగలరా? ఆకాశం నుండి అకస్మాత్తుగా వచ్చే డ్రోన్ షాట్లు, సినిమాటిక్ గ్రాఫిక్స్ గురించి మర్చిపోండి. డిజిటల్ ట్రిక్స్‌కి పాల్పడకుండా, ఇంత పెద్ద ఎత్తున నిజమైన జనసమూహ నియంత్రణతో కూడిన ఈవెంట్‌ను వారు ఈ జన్మలో చేసి చూపించగలరా.?లాజిస్టిక్స్‌ను పరిశీలించండి. వేదిక వద్ద మాత్రమే కాకుండా, చేరుకునే మార్గాల్లోనూ, చివరకు ఇంటికి వెళ్ళే ముందు కూడా తినమని లౌడ్‌స్పీకర్లలో పిలుపునిస్తూ భోజనాలు అందించడం. ఇది కేవలం ఆతిథ్యం కాదుబీ ఇది నాయకుల సమిష్టి విజయం. తమ సమావేశాలలో కనీసం ఒకదానికైనా ఇంత విస్తృతమైన ఏర్పాట్లు చేయగలరా అని వైసీపీ నిజాయితీగా ప్రశ్నించుకోవాలి.
తెలుగుదేశం మహానాడు కేవలం ఒక పార్టీ కార్యక్రమం కాదుబీ అది ఒక ఎమోషన్. ఇలాంటి దృశ్యాలను చూసినప్పుడు, అది ఎందుకో స్పష్టమవుతుంది. ఇది కేవలం రాజకీయ అధికారం గురించి కాదుబీ ఇది తెలుగుదేశం పార్టీ సంస్థాగత నిర్మాణానికి ఒక తిరుగులేని నిదర్శనం. ప్రతి రాజకీయ పార్టీ దీనిని నిశితంగా అధ్యయనం చేయాలి. కడపలో కూడా, ఎమోషన్‌తో.. మరింత క్రమశిక్షణతో.. ఓపెన్ ఎయిర్‌లో.. ధైర్యంగా.. దిగ్విజయంగా మహానాడు నిర్వహించి, 43 ఏళ్ల దాని చరిత్రలో మరో మైలురాయిని అధిగమించి, కొత్త చరిత్ర సృష్టించింది. ఇది నిజంగా సాధ్యమేనా అని మిగతా పార్టీలు ఆశ్చర్యపోతున్నాయి.

# కడప మహానాడు అద్భుత విజయం

**జిల్లా నాయకత్వమంతా శ్రమించి పనిచేశారు -కార్యకర్తల సమిష్టికృషి అభినందనీయం**
**టెలి కాన్ఫరెన్స్‌లో నేతలను ప్రశంసించిన చంద్రబాబు**

అమరావతి,**మే30 ఆంధ్ర ప్రగతి:**
కడప మహానాడు అద్భుతంగా జరిగిందని.. జిల్లా నాయకత్వమంతా కలిసి పనిచేసి విజయవంతం చేశారని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. సక్సెస్ చేసిన నేతలకు అభినందనలు... కార్యకర్తలకు హ్యాట్సాఫ్ అని అభినందించారు. నాయకత్వం సమిష్టిగా పనిచేస్తే ఏ కార్యక్రమమైనా సజావుగా జరుగుతుందని కడప మహానాడుతో నిరూపితమైందన్నారు. టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్యనేతలు, గ్రామస్థాయి నాయకులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. మంత్రులంతా కార్యకర్తల్లా పనిచేసి స్ఫూర్తినిచ్చారని కొనియాడారు. మహానాడుకు ప్రజలు, కార్యకర్తలు స్వచ్ఛందంగా రావడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. మహానాడులో ప్రవేశపెట్టిన 'నా తెలుగు కుంటుంబం'లోని ఆరు శాసనాల కాన్సెప్ట్‌ను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేస్తున్నామన్నారు. ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేపట్టిన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, పాలనా నిర్ణయాలపై ప్రజల్లో సానుకూలత ఉందని తెలిపారు. ప్రజలకు ఏడాది పాలనలో ఏం చేశామో... రాబోయే రోజుల్లో ఏం చేస్తామో మహానాడు ద్వారా వివరించామన్నారు. ప్రజలతో నాయకులు మరింత మమేక మవ్వడం ద్వారా ప్రభుత్వం చేపట్టే




కార్యక్రమాలపై నిరంతరం చర్చించేలా చూడాలని సూచనలు చేశారు.
తాను ప్రతి నెలా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడానికి కారణం కూడా అదే అని చెప్పుకొచ్చారు. ఎమ్మెల్యేలు కూడా విధిగా పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొనాలని ఆదేశించారు. జూన్ నెలలోనే తల్లికి వందనం, అన్నదాత పథకాలు ప్రారంభిస్తామని... ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించబోతున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమం అందేలా సంక్షేమ కేలండర్‌ను త్వరలోనే ప్రకటిస్తామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. మరోవైపు కోనసీమ జిల్లాలో శనివారం సీఎం చంద్రబాబు పర్యటన సందర్భంగా ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. శనివారం మధ్యాహ్నం గంటలకు ముమ్మిడివరం మండలం సి.హెచ్.గున్నేపల్లి గ్రామంలో ఏర్పాటు- చేసిన హెలిపాడ్‌లో సీఎం దిగనున్నారు. అక్కడ నుంచి బయలుదేరి మధ్యాహ్నం 1:05 గంటలకు కాట్రేనికోన మండలం చెయ్యారులో ఉపాధి హామీ పథకంలో పూడికతీత తీసే ఉపాధి కూలీలతో మాటామంతి నిర్వహిస్తారు. అనంతరం అక్కడే ఏర్పాటు- చేసిన కార్యక్రమంలో పలువురు అర్హులకు పింఛన్ పంపిణీ చేయనున్నారు. అదే గ్రామంలో ఏర్పాటు- చేసిన ప్రజావేదిక కార్యక్రమంలో గ్రామస్తులతో సమావేశం కానున్నారు. అక్కడే జిల్లాకు సంబంధించి పేదల సేవలో బంగారు కుటుంబ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టనున్నారు. అనంతరం సీహెచ్ గున్నేపల్లి గ్రామంలో 3:35 గంలకు నియోజకవర్గం లోని టీ-డీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశంలో పాల్గొననున్నారు. 5:15 గంటలకు గున్నేపల్లి హెలిప్యాడ్ నుంచి తిరిగి ప్రయాణం కానున్నారు. జిల్లాలో సుమారు ఐదు గంటల పాటు- సీఎం పర్యటన జరగనుంది. ఈ నేపథ్యంలో ఏర్పాట్లు-ను జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, ఎస్పీ కృష్ణారావు, చంద్రబాబు నాయుడు ప్రోగ్రాం కో ఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజులు పరిశీలించారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సహకరించాలని వారు కోరారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శనివారం 31 మే 2025

# పంజాబ్ బ్యాటింగ్ పై దిగ్గజ క్రికెటర్ మండిపాటు



ఐపీఎల్ క్వాలిఫయర్ 1 రంజుగా సాగుతుందని ఆశించిన అభిమానులకు నిరాశే ఎదురైంది. లీగ్ దశలో తిరుగులేని విజయాలతో దూసుకెళ్లి, టాప్ పొజిషన్ లో నిలిచిన పంజాబ్ కింగ్స్ .. తమ పాత తరహా ఆటనే మరోసారి పునరావృతం చేసింది. ముఖ్యంగా నిర్లక్ష్య పూరిత బ్యాటింగ్ ప్రదర్శనతో నిరాశ పరిచింది. తాజాగా పంజాబ్ బ్యాటర్ల శైలిని దిగ్గజ క్రికెటర్ సునీల్ గావస్కర్ తూర్పార పట్టాడు. క్వాలిఫయర్ 1 లాంటి మ్యాచ్ లో ఇలాంటి బ్యాటింగ్ ప్రదర్శనను అస్సలు ఎక్స్పెక్ట్ చేయలేదని వాపోయాడు. తమ షాట్లతో బ్యాటర్లు సూసైడ్ లాంటి ఆటతీరును ప్రదర్శించాడని ధ్వజమెత్తాడు. ఈ మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన పంజాబ్ 14.1 ఓవర్లలో 101 పరుగులకు ఆలౌటవగా, ఆర్సీబీ కేవలం పది ఓవర్లలోనే రెండు వికెట్లు కోల్పోయి 106 పరుగులు చేసి ఫైనల్లోకి అర్హత సాధించింది. ఈ టోర్నీలో ఆర్సీబీ నాలుగోసారి ఫైనల్ కు చేరగా, 9 ఏళ్ల తర్వాత ఈ ఘనతను సాధించింది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన పంజాబ్ బౌలర్లు అనవసరమైన దూకుడు షాట్లతో వికెట్లు పారేసుకున్నారు. ఆరంభంలో యువ ఓపెనర్ ప్రియాంశ్ ఆర్య నేరుగా ఫీల్డర్ చేతుల్లోకి బంతిని కొట్టడంతో ప్రారంభమైన వికెట్ల పతనం అలా అలా సాగుతూనే ఉంది. ముఖ్యంగా ప్రభ్ సిమ్రాన్ సింగ్, కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, జోష్ ఇంగ్లీస్ పేసర్ల బౌలింగ్ లో స్లాగ్ షాట్లకు ప్రయత్నించి వికెట్లు పారేసుకున్నారు. నిజానికి నాలుగో ఓవర్లోనే రెండు వికెట్లు కోల్పోయిన దశలో బాధ్యతా రహితమైన షాట్ ఆడి, శ్రేయస్ వికెట్ పారేసుకున్నాడని గావస్కర్ మండిపడ్డాడు. ఇక సుయాశ్ శర్మ సంధించిన గూగ్లీలను రీడ్ చేయడంలో విఫలమైన బ్యాటర్లు వికెట్లు పారేసుకున్నారు. ఈ మ్యాచ్ లో చెరో మూడు వికెట్లతో జోష్ హేజిల్ వుడ్, సుయాష్ సత్తా చాటారు. ఇక అద్భుతమైన బౌలింగ్ ప్రదర్శనకు గాను సుయాశ్ కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. టేబుల్ టాపర్ గా నిలిచి, టాప్-2లో ప్లేస్ దక్కించుకున్నందుకుగాను పంజాబ్ కు ఫైనల్ చేరేందుకు మరో చాన్స్ దక్కనుంది. జూన్ 1న జరిగే క్వాలిఫయర్ 2లో విజయం సాధిస్తే, ఎంచక్కా ఫైనల్ కు చేరుకోవచ్చు. అక్కడ ఆర్సీబీతో ప్రతీకార మ్యాచ్ ఆడొచ్చు. ఐపీఎల్లో ప్లే ఆఫ్ మ్యాచ్ ల ద్వారా టాప్ -2లో నిలిచిన జట్లకు ఫైనల్ చేరేందుకు రెండు అవకాశాలు ఉంటాయి. ఈ అవకాశాన్ని అయినా సద్వినియోగం చేసుకోవాలని పంజాబ్ ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. ఇక ఈనెల 30న అంటే శుక్రవారం జరిగే ఎలిమినేటర్ మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్, ముంబై ఇండియన్స్ జట్లు తలపడుతున్నాయి. ఈ మ్యాచ్ లో గెలిచిన జట్టు.. క్వాలిఫయర్ 2కి అర్హత సాధిస్తుంది. అక్కడ పంజాబ్ తో మ్యాచ్ ఆడుతుంది. ఏదేమైనా అద్భుత ఆటతీరుతో ప్లే ఆఫ్స్ కు చేరిన పంజాబ్.. ఇలా చెత్త ఆటతీరుతో క్వాలిఫయర్ 1లో ఓడిపోవడం ఆ జట్టు అభిమానులను బాధిస్తోంది. మరోవైపు సునాయసంగా క్వాలిఫయర్ 1ను క్లియర్ చేసి, నాలుగో సారి ఫైనల్ కు చేరిన ఆర్సీబీని చూసి, ఆ జట్టు అభిమానులు ఫుల్ పార్టీ మూడ్ లోకి వెళ్లిపోయారు.



# చేపలు పడుతూ ఎంజాయ్ చేస్తున్న మహి

ఐపీఎల్ 2025 (ఇండియన్ ప్రీమియర్ లీగ్) నుండి చెన్నై సూపర్ కింగ్స్ జట్టు నిష్క్రమించిన సంగతి తెలిసిందే. అనంతరం కెప్టెన్ కూల్ మహేంద్ర సింగ్ ధోని తన స్వస్థలం రాంచీకి వెళ్లాడు. ఇప్పుడు మహికి సంబంధించి ఫొటో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. తన ఫాం హౌజ్ లో ధోనీ చేపలు పడుతున్న ఫొటోలు సోషల్ మీడియాలో ప్రత్యక్షమయ్యాయి. అయితే ధోనీ ఐపీఎల్ నుంచి నిష్క్రమించిన తర్వాత తన రిటైర్మెంట్ గురించి ఎదురైన ప్రశ్నకు సమాధానం ఇస్తూ..తాను రాంచీకి వెళ్తానని అక్కడే చాలా సమయం గడుపుతానంటూ చెప్పుకొచ్చాడు. అన్నట్లుగా ధోనీ రాంచీలోని తన ఫాంహౌజ్ కు వెళ్లాడు. ధోనీకి కాస్త సమయం దొరికితే చాలు తన ఫాంహౌజ్ లో వాలిపోతుంటాడు. చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ఐపీఎల్ నుంచి నిష్క్రమించగానే, మహేంద్ర సింగ్ ధోని రిటైర్మెంట్ గురించి చర్చ చాలా తీవ్రంగా మారింది. ధోనీ తన రిటైర్మెంట్ ప్రకటిస్తాడని అందరూ అనుకున్నారు. అయితే, ఇప్పటివరకు అలాంటి అధికారిక సమాచారం ఏదీ బయటకు రాలేదు. పదవీ విరమణ విషయంపై ధోని మాట్లాడుతూ... రాబోయే 4-5 నెలలు వేచి ఉండి కష్టపడి పనిచేస్తానని చెప్పాడు. దీని తర్వాతే ఏదైనా నిర్ణయం తీసుకుంటానని తెలిపాడు.

# క్రికెటర్ వైభవ్ సూర్యవంశీకి మోడీ అభినందనలు

## పాట్నా ఎయిర్‌పోర్టులో తల్లిదండ్రులతో సహా మోడీతో భేటీ



ప్రధాని మోడీని యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ కలిశారు. పాట్నా ఎయిర్‌పోర్టులో తల్లిదండ్రులతో కలిసి వైభవ్ సూర్యవంశీ.. మోడీని కలిశారు. చిన్న వయసులో రాజస్థాన్ రాయల్స్ తరపున ఐపీఎల్‌లో ఆడిన వైభవ్ సూర్యవంశీ రికార్డులు సృష్టించాడు. దేశ వ్యాప్తంగా సీనియర్ క్రికెటర్ల నుంచి, ప్రముఖుల నుంచి ప్రశంసలు అందాయి. తాజాగా ప్రధాని మోడీ కూడా భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ప్రధాని మోడీ ఎక్స్ ట్విట్టర్‌లో ఫొటోలు పోస్ట్ చేశారు. 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ 2025 ఐపీఎల్‌లో మెరుపులు సృష్టించాడు. రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడి సరికొత్త చరిత్ర సృష్టించాడు. గతేడాది జెడ్డాలో జరిగిన మెగా వేలంలో రాజస్థాన్ రాయల్స్ రూ. 1.1 కోట్లకు కొనుగోలు చేసింది. అప్పుడు వైభవ్ వయసు కేవలం 13 సంవత్సరాలు. ఏప్రిల్ 19న జైపూర్‌లోని సవాయ్ మాన్సింగ్ స్టేడియంలో లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌తో ఐపీఎల్‌లోకి ఎంట్రీ- ఇచ్చాడు. శార్దూల్ ఠాకూర్ వేసిన మొదటి బంతికే సిక్స్ కొట్టి సూపర్ అనిపించుకున్నాడు. ఇక అప్పటి నుంచి వెనక్కి తిరిగి చూడలేదు. వరుసగా జరిగిన ఏడు మ్యాచ్‌ల్లో మెరుపులు సృష్టించాడు. 36 సగటు-తో 252 పరుగులు, 206.55 స్ట్రయిక్ రేట్‌తో యశస్వి జైస్వాల్‌తో బలమైన ఓపెనింగ్ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఈక్రమంలో ప్రధాని మోడీ సూర్యవంశీని అభినందించారు. మంచి భవిష్యత్ ఉందని, ఇలాగేముందుకు సాగాలని ఆకాంక్షించారు.



# నెంబర్‌వన్‌ను చిత్తుచేసి..సెమీస్‌కు సాత్విక్ జోడీ

## సింగపూర్ ఓపెన్ బ్యాడ్మింటన్

సింగపూర్: డబుల్స్ టాప్ జోడీ సాత్విక్ సాయిరాజ్/చిరాగ్ శెట్టి ఈ సీజన్‌లో తొలి టైటిల్ దిశగా ముందడుగు వేసింది. సింగపూర్ ఓపెన్‌లో ప్రపంచ నెంబర్‌వన్ ర్యాంక్ జోడీని చిత్తుచేసి సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది. శుక్రవారం జరిగిన సెమీఫైనల్లో 27వ ర్యాంకరైన భారత ద్వయం 21-17, 21-15తో గో జీ ఫీ/నూర్ ఇజుద్దీన్ (మలేసియా)పై గెలుపొందింది. భారత జంట సెమీస్‌లో మలేసియాకే చెందిన మూడోసీడ్ ఆరోన్ చియా/సో వూయి యిక్‌తో అమీతుమీ

# ముంబై ముందుకు

## క్వాలిఫయర్-2కు అర్హత
## రోహిత్ హాఫ్ సెంచరీ
## పోరాడిన సాయి సుదర్శన్
## గుజరాత్ ఇంటికి



ముల్లన్‌పూర్: ఆల్‌రౌండ్‌షోతో చెలరేగిన ముంబై ఇండియన్స్ క్వాలిఫయర్-2కి అర్హత సాధించింది. బ్యాటర్లు కలిసికట్టుగా కదం తొక్కడంతో పాటు బౌలర్లు కీలక సమయాల్లో వికెట్లు తీసి ప్రత్యర్థిని దెబ్బతీశారు. దీంతో శుక్రవారం గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో 20 పరుగుల తేడాతో గెలిచింది. తద్వారా ఆదివారం పంజాబ్‌తో పోరుకు సిద్ధమైంది. ఇందులో గెలిచిన జట్టు బెంగళూరుతో ఫైనల్లో తలపడుతుంది. ఇక భారీ ఛేదనలో సాయి సుదర్శన్ (49 బంతుల్లో 10 ఫోర్లు, 1 సిక్స్‌తో 80) అద్భుతంగా పోరాడినా అతడికి పెద్దగా సహకారం అందలేదు. లీగ్ ఆరంభం నుంచి దాదాపు టేబుల్ టాపర్‌గానే కొనసాగిన టైటాన్స్ చివరకు ప్లేఆఫ్స్ నుంచి నిష్క్రమించక తప్పలేదు. ముందుగా ముంబై 20 ఓవర్లలో 5 వికెట్లకు 228 పరుగులు చేసింది. రోహిత్ (50 బంతుల్లో 9 ఫోర్లు, 4 సిక్సర్లతో 81), బెయిర్‌స్టో (22 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సర్లతో 47), సూర్యకుమార్ (20 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్సర్లతో 33) వేగంగా ఆడారు. ప్రసిద్ధ్, సాయి కిశోర్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదనలో గుజరాత్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 208 పరుగులు చేసి ఓడింది. సుందర్ (48), రూథర్‌ఫోర్డ్ (24) ఓ మాదిరిగా ఆడారు. బౌల్ట్‌కు రెండు వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా రోహిత్ నిలిచాడు.

ూనెఅజూ టశీతీఖ్శుతీస 5 ంవఘశీఅఎం

చివర్లో తడబాటు: భారీ ఛేదనలో గుజరాత్‌కు తొలి ఓవర్‌లోనే గట్టి ఝలక్ తగిలింది. కెప్టెన్ గిల్ (1)ను పేసర్ బౌల్ట్ ఎల్బీగా వెనక్కి పంపాడు. కానీ మరో ఓపెనర్ సాయి సుదర్శన్ మాత్రం తన పోరాటాన్ని కొనసాగించాడు. కానీ విజయం ఖాయమనుకున్న దశలో కీలక వికెట్లు తీసిన ముంబై బౌలర్లు మ్యాచ్‌ను తమ వైపునకు తిప్పేశారు. ఆరంభంలో సాయి, వన్‌డౌన్ బ్యాటర్ కుశాల్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. అలాగే పవర్‌ప్లేలో జట్టు 66/1 స్కోరు చేసింది. ఆ వెంటనే స్పిన్నర్ శాంట్నర్ ఓవర్‌లో కుశాల్ హిట్ వికెట్‌గా వెనుదిరిగాడు. అయితే సాయి మాత్రం ఎదురుదాడి ఆపలేదు. ఈ దశలో మ్యాచ్ గుజరాత్ వైపే కనిపించింది. కానీ బుమ్రా 14వ ఓవర్‌లో సూపర్ యార్కర్‌తో సుందర్‌ను బౌల్డ్ చేయడంతో సీన్ మారిపోయింది. అప్పటికి మూడో వికెట్‌కు 84 పరుగుల భాగస్వామ్యం జత చేరింది. ఆ తర్వాత పేసర్ గ్లీసన్ టైటాన్స్‌కు గట్టి షాక్ ఇస్తూ సుదర్శన్‌ను బౌల్డ్ చేయడంతో టైటాన్స్ చేసేదేమీ లేకపోయింది. దీనికి తోడు బుమ్రా 18వ ఓవర్‌లో 9 పరుగులే ఇవ్వడంతో సమీకరణం మరింత క్లిష్టంగా మారింది. రూథర్‌ఫోర్డ్ (24)ను బౌల్ట్ అవుట్ చేయడంతో చివ రి ఆరు బంతుల్లో టైటాన్స్‌కు 24 పరుగులు అవసరమయ్యాయి. కానీ మూడు పరుగులే రావడంతో ముంబై సంబరాల్లో మునిగింది.



కలిసికట్టుగా..: టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ముంబై ధనాధన్ ఆటతీరుతో హోరెత్తించింది. క్రీజులోకి దిగిన ప్రతీ బ్యాటర్ గుజరాత్ బౌలర్లపై ఆధిపత్యం చూపాడు. దీనికి తోడు వారి ఫీల్డింగ్ వైఫల్యం కూడా కలిసివచ్చింది. రికెల్టన్ స్థానంలో బరిలోకి దిగిన ఓపెనర్ బెయిర్‌స్టో తుఫాన్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకోగా.. మరో ఓపెనర్ రోహిత్ నిలకడగా కొనసాగాడు. చివర్లో హార్దిక్ ఫినిషింగ్ టచ్ ఇవ్వడంతో భారీ స్కోరు సాధ్యమైంది. వాస్తవానికి రోహిత్ మూడు పరుగుల వద్ద ఉన్నప్పుడు కొట్జీ సులువైన క్యాచ్‌ను వదిలేశాడు. అలాగే 12 పరుగుల వద్ద కీపర్ కుశాల్ కూడా అందుకోలేకపోయాడు. అటు బెయిర్‌స్టో నాలుగో ఓవర్‌లో 6,4,6,6,4తో 26 పరుగులు రాబట్టాడు. ఇక ఆరో ఓవర్‌లో రోహిత్ 6,4,4తో పవర్‌ప్లేలో జట్టు 79 పరుగులు సాధించింది. బెయిర్‌స్టో జోరుకు ఎనిమిదో ఓవర్‌లో స్పిన్నర్ సాయికిశోర్ బ్రేక్ వేశాడు. సుదర్శన్ డైవ్ చేస్తూ క్యాచ్ అందుకోవాలనుకున్నా ఆ బంతి లక్కీగా పక్కనే ఉన్న కొట్జీ చేతుల్లో పడింది. దీంతో తొలి వికెట్‌కు 84 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఆ తర్వాత స్పిన్నర్లు రషీద్, సాయి ఓవర్లలో రోహిత్ బౌండరీలతో ధాటిని కొనసాగించగా.. సూర్య సైతం కొట్జీ ఓవర్‌లో రెండు సిక్సర్లు బాదాడు. అదే ఓవర్‌లో సూర్య క్యాచ్‌ను కీపర్ కుశాల్ వదిలేశాడు. కానీ 13వ ఓవర్‌లో స్వీప్ షాట్‌కు వెళ్లి సూర్య అవుటయ్యాడు. అప్పటికే రెండో వికెట్‌కు 59 పరుగులు జత చేరాయి. అనంతరం డెత్ ఓవర్లలో వరుసగా రోహిత్, తిలక్ (25), నమన్ (9) వికెట్లను కోల్పోయినా.. చివరి ఓవర్‌లో కెప్టెన్ హార్దిక్ (22 నాటౌట్) మూడు సిక్సర్లతో 22 పరుగులు రాబట్టి స్కోరును 220ం దాటించాడు.

### ఏపీలో కూడా సినిమా

# అవార్డులు ప్రకటించాలి

### ప్రభుత్వాలకు మురళీమోహన్ కీలక విన్నపం



ఆంధ్రప్రదేశ్‌లో కూడా రాష్ట్ర ప్రభుత్వం సినిమా అవార్డులను ప్రకటించాలని ప్రముఖ సినీ నటుడు మురళీమోహన్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అందించే గద్దర్ అవార్డుల ప్రకటన కోసం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తెలుగు సినిమాకు సంబంధించి రెండు రాష్ట్ర ప్రభుత్వాలు అవార్డులు ఇచ్చే విషయంలో ఒక అవగాహనకు రావాలని, వివాదాలకు తావివ్వకుండా వ్యవహరించాలని ఆయన హితవు పలికారు. ఒకే తెలుగు సినిమాకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ అవార్డులు ఇవ్వడం సరైన పద్ధతి కాదని మురళీమోహన్ అభిప్రాయపడ్డారు. "ఇలా చేయడం వల్ల అనవసరమైన చర్చలకు, వివాదాలకు దారితీస్తుంది. దీనికి బదులుగా, రెండు రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఒక నిర్ణయానికి రావాలి. ఒక ఏడాది తెలంగాణ ప్రభుత్వం అవార్డులు ప్రకటిస్తే, మరుసటి ఏడాది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించాలి. ఈ పద్ధతి పాటించడం వల్ల ఎలాంటి సమస్యలు ఉండవు" అని ఆయన సూచించారు. ఈ సందర్భంగా మురళీమోహన్ మాట్లాడుతూ... "తెలంగాణలో ఈ సినిమాకు, ఆంధ్రాలో ఆ సినిమాకు అవార్డు ఇచ్చారనేది వివాదానికి దారితీస్తుంది. తెలుగు సినిమాకు రెండు రాష్ట్రాలూ కావాలి. ఒక రాష్ట్రం ఎక్కువ, మరో రాష్ట్రం తక్కువ కాదు. సినిమాకు సంబంధించి తెలుగు ప్రేక్షకులంతా ఒకటే. మన సినిమాలు ప్రపంచవ్యాప్తంగా ప్రదర్శితమవుతున్నాయి. తెలుగు సినిమాలను మనకంటే ముందు అమెరికా వాళ్లు చూస్తున్నారు" అని వివరించారు. తెలుగు సినిమా పరిశ్రమ, ప్రేక్షకుల ఐక్యతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోవాలని ఆయన కోరారు. మురళీమోహన్ సూచనపై ఇరు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ఎలా స్పందిస్తాయో వేచి చూడాలి.

## హైదరాబాదులో ఘనంగా

# ఎన్టీఆర్ ఫిల్మ్ అవార్డుల ప్రదానోత్సవం

**ఎన్టీఆర్ 102వ జయంతి....**

**ముఖ్య అతిథిగా మోహనకృష్ణ**

**సీబీజె కళావేదిక ఎన్టీఆర్ ఫిల్మ్ అవార్డుల కార్యక్రమం**

**తొలిసారిగా త్రివిధ దళాల సైనికాధికారులకు 'ఎన్టీఆర్ దేశ్ రక్షక్ అవార్డులు'**

**'ఆపరేషన్ సింధూర్'లో ప్రతిభ చూపిన అధికారులకు పురస్కారాలు**

**సీనియర్ నిర్మాతలకు ఎన్టీఆర్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డులు**

**'నట సార్వభౌముడు' ప్రత్యేక సంచిక ఆవిష్కరణ**




విశ్వవిఖ్యాత నటుడు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 102వ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లో ఒక ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ వేడుకలో సినీ రంగ ప్రముఖులతో పాటు దేశ రక్షణలో పాలుపంచుకుంటున్న సైనికాధికారులను కూడా సత్కరించడం విశేషం. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సమర్పణలో, కళావేదిక సంస్థ ఈ సీబీజె కళావేదిక ఎన్టీఆర్ ఫిల్మ్ అవార్డ్స్ కార్యక్రమాన్ని ప్రసాద్ ల్యాబ్‌లో వైభవంగా నిర్వహించింది. ఈ సంవత్సరం ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని, కళావేదిక సంస్థ వ్యవస్థాపకురాలు భువన రాయవరపు నేతృత్వంలో, సీనియర్ నిర్మాత ఆర్వీ రమణమూర్తి ఆశయాలకు అనుగుణంగా 'ఎన్టీఆర్ దేశ్ రక్షక్ అవార్డులు'ను ప్రవేశపెట్టారు. దేశ సేవలో అసాధారణ ప్రతిభ కనబరిచిన త్రివిధ దళాలకు చెందిన అధికారులకు ఈ పురస్కారాలను అందించారు. ముఖ్యంగా 'ఆపరేషన్ సింధూర్'లో విశేష సేవలందించిన మేజర్ జనరల్ ఎన్.ఎస్. రావు, మేజర్ భరత్, గ్రూప్ కెప్టెన్ పి.ఆర్. ప్రసాద్, కెప్టెన్ టి.ఎన్. సాయికుమార్‌లు ఈ ప్రతిష్ఠాత్మక అవార్డులను ప్రముఖుల చేతుల మీదుగా అందుకున్నారు. ఇదే వేదికపై, సీనియర్ నిర్మాతలు శ్రీమతి ఎన్.ఆర్. అనురాధ, శ్రీ చదలవాడ శ్రీనివాసరావులకు కళావేదిక సంస్థ అందించే ఎన్టీఆర్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జీవిత విశేషాలతో కళావేదిక రూపొందించిన 'నట సార్వభౌముడు' ప్రత్యేక సంచికను కూడా అతిథులు ఆవిష్కరించారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్టీఆర్ తనయుడు, ప్రముఖ సినిమాటోగ్రాఫర్ శ్రీ నందమూరి మోహనకృష్ణ మాట్లాడుతూ, అంతటి మహనీయుడికి కుమారుడిగా జన్మించడం తన అదృష్టమని అన్నారు. "ఒక పేద రైతు కుటుంబం నుంచి వచ్చి, అసాధారణ నటుడిగా, ఆపై అద్వితీయ నాయకుడిగా ఎదిగి ముఖ్యమంత్రి కావడం చాలా అరుదైన విషయం," అని ఆయన పేర్కొన్నారు.

ఎన్టీఆర్ నటుడిగా ఉన్నప్పటి నుంచే ప్రజా సేవ పట్ల తపన చూపారని, కరువు, తుఫాను, యుద్ధ సమయాల్లో ప్రజలను ఏకతాటిపై నడిపించి, విరాళాలు సేకరించి ప్రభుత్వానికి అండగా నిలిచారని మోహనకృష్ణ గుర్తు చేసుకున్నారు. "ఈ రోజు మనం మాట్లాడుకుంటున్న అనేక సంక్షేమ పథకాలకు ఆయనే ఆద్యుడు. అలాంటి మహానుభావుడి స్మారకంగా ఇంత గొప్ప కార్యక్రమం నిర్వహించడం, నిజమైన హీరోలైన సైనికాధికారులను సత్కరించడం అభినందనీయం" అంటూ కళావేదిక నిర్వాహకురాలు భువన రాయవరపును ప్రశంసించారు. ఈ కార్యక్రమం ఎన్టీఆర్ బహుముఖ ప్రజ్ఞకు, ఆయన అందించిన స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది.



## తెలుగమ్మాయికి అమెరికన్

# మ్యూజిక్ అవార్డు!

నుదుటిన పెద్ద బొట్టు, భారతీయత ఉట్టిపడే ఆహార్యంతో పాటూ అమెరికన్ యాక్సెంట్ తో ర్యాప్ ప్రపంచంలో ఎంతో మంచి క్రేజ్ సంపాదించుకున్న రాజకుమారి అసలు పేరు శ్వేతా రావు ఎల్లాప్రగడ. ఆమె స్టేజ్ ఎక్కిందంటే అక్కడున్న ఆడియన్స్ మొత్తం ఉగ్రూతలూగడం ఖాయం. ఓ వైపు ర్యాప్ తో పాటూ మరోవైపు హిప్ హాప్ తో అదరగొడుతూ షో ను రచ్చ చేస్తూ ఉంటుంది. తాజాగా అమెరికన్ మ్యూజిక్ అవార్డును గెలుచుకున్న రాజకుమారి భారతీయురాలే. అంతేకాదు తాను తెలుగమ్మాయి కూడా. రాజకుమారి అసలు పేరు శ్వేతా రావు. శ్వేత పుట్టకముందే తన పేరెంట్స్ అమెరికాలో సెటిలవడంతో తాను పుట్టి పెరగడం మొత్తం అక్కడే జరిగాయి. చదువు కూడా కాలిఫోర్నియాలోనే. అయితే అమెరికాలో ఉన్నప్పటికీ శ్వేతా ఫ్యామిలీ తెలుగు సంప్రదాయాన్ని వీడలేదు. ఐదేళ్ల వయసు నుంచే శాస్త్రీయ నృత్యంలో భాగంగా కూచిపూడి, భరతనాట్యం, కథక్ నేర్చుకుని దేశవిదేశాల్లో పెర్ఫార్మెన్సులు ఇచ్చింది. అమెరికాలోని హిప్ హాప్ గ్రూప్ ఫ్యూజీ చేసిన ది స్కోర్ ఆల్బమ్ చూసి ఇంట్రెస్ట్ తో తాను కూడా అది నేర్చుకుని 14 ఏళ్లకే హిప్ హాప్ డ్యాన్సర్ గా గుర్తింపు తెచ్చుకుంది. హిప్ హాప్ డ్యాన్సర్ గా కంటిన్యూ అవుతూనే ర్యాపర్ గా సాంగ్స్ రాసి పాడుతుంటే తన ఫ్రెండ్స్ విని ఎంజాయ్ చేస్తూ తనను ది ఇండియన్ ప్రిన్సెస్ అని పిలిచేవారట. దానికి తెలుగు అర్థం రాజకుమారి కాబట్టి, ర్యాపర్ గా మారాక తన పేరును కూడా రాజకుమారిగా మార్చుకుంది శ్వేతారావు. శ్వేతారావు పేరుతో సాంగ్స్ పాడితే ఆడియన్స్ కు ఇంట్రెస్ట్ ఉండదని, ర్యాపర్ రాజకుమారిగా పేరు మార్చుకుని, స్టేజ్ మీద పాట మధ్యలో అమ్మవారి స్టైల్ లో డ్యాన్స్ చేసి పేరుకు తగ్గ ర్యాపర్ గా గుర్తింపు తెచ్చుకుంది. ర్యాపర్ గా మారిన కొన్నాళ్లకే గ్రామీ అవార్డుకు నామినేట్ అవడంతో పాటూ బీఎమ్ఐ పాప్ అవార్డును కూడా అందుకుంది. ఎంటీవీ యూరోపియన్ మ్యూజిక్ అవార్డుకు మూడుసార్లు నామినేట్ అయిన రాజకుమారి గతేడాది ఆర్కేన్ లీగ్ ఆఫ్ లెజెండ్స్ సీజన్2 కోసం పాడిన రెనెగేడ్ సాంగ్ తో రీసెంట్ గా అమెరికన్ మ్యూజిక్ అవార్డును సొంతం చేసుకుంది.

# రేవంత్‌ని కలిసిన వీరమల్లు నిర్మాత



నిర్మాత ఏఎం రత్నం అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరారని, కండిషన్ సీరియస్ గా ఉందని కొన్ని మీడియాల్లో ప్రచారమైంది. హరిహర వీరమల్లు ప్రచారం, రిలీజ్ షెడ్యూళ్లతో బిజీగా ఉన్న ఆయన, కళ్లు తిరిగి పడిపోవడంతో ఆస్పత్రి పాలయ్యారంటూ ఒక సెక్షన్ మీడియాలో ప్రచారమైంది. అయితే ఈ వార్తల్ని ఏఎం రత్నం సోదరుడు ఎ. దయాకర్ రావు ఖండించారు. ఆయన ఆరోగ్యంగా ఉన్నారని, తప్పుడు వార్తలు ప్రచారం చేయొద్దని కోరారు. ఇంతలోనే ఇప్పుడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఏ.ఎం రత్నం కలిసారని, టికెట్ రేట్లు సహా పలు అంశాలపై ముఖ్యమంత్రితో మంతనాలు సాగించారని అధికారికంగా చిత్ర నిర్మాణ సంస్థ ప్రకటించింది. రేవంత్ తో రత్నం ఫోటోగ్రాఫ్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారింది.


# శ్రీలీల బౌన్స్ బ్యాక్



ధమాకాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన శ్రీలీల ఆ సినిమాతోనే ఓవర్ నైట్ స్టార్ హీరోయిన్ గా మారింది. అప్పటి నుంచి స్టార్ ఛాన్స్ లతో అదరగొట్టేస్తున్న అమ్మడు ప్రతి సినిమాతో తనను అభిమానిస్తున్న ఆడియన్స్ ను సర్ ప్రైజ్ చేస్తూనే వస్తుంది. హీరోయిన్ గా నటించడం అందరు చేస్తారు కానీ హీరోలతో ఈక్వల్ గా డ్యాన్స్ చేసే కథానాయికలు చాలా తక్కువ మంది ఉన్నారు. వారిలో శ్రీలీల పేరు బాగా వినిపిస్తుంది. స్టార్ ఛాన్స్ లు వచ్చాయి కానీ వాటి ఫలితాల వల్ల శ్రీలీల కాస్త వెనకపడింది. గుంటూరు కారం తర్వాత పెద్దగా అవకాశాలు అందుకోని శ్రీలీల నెక్స్ట్ సినిమాల విషయంలో కాస్త జాగ్రత్త వహిస్తుంది. ప్రస్తుతం అమ్మడు మాస్ మహారాజ్ రవితేజతో మాస్ జాతార సినిమా చేస్తుంది. ఈ సినిమాతో మరోసారి ధమాకాని మించిన హిట్ అందుకోవాలని చూస్తుంది అమ్మడు. ఇక నెక్స్ట్ బాలీవుడ్ లో కూడా అక్కడ యువ హీరో కార్తీక్ ఆర్యన్ తో సినిమా చేస్తుంది అమ్మడు. ఆ సినిమా టీజర్ తోనే బీ టౌన్ ఆడియన్స్ కి దగ్గరైంది శ్రీలీల. ఆషికి ఫ్రాంచైజీలో భాగంగా ఆషికి 3 గా వస్తున్న ఈ సినిమా మీద శ్రీలీల కూడా చాలా హోప్స్ పెట్టుకుంది. ఐతే ఈ సినిమాలతో శ్రీలీల తిరిగి బౌన్స్ బ్యాక్ అవ్వాలని చూస్తుంది. తన యాక్టింగ్ టాలెంట్ తో ఇప్పటికే మంచి గుర్తింపు తెచ్చుకున్న శ్రీలీల నెక్స్ట్ సినిమాలతో హిట్ ట్రాక్ ఎక్కాలని చూస్తుంది. తెలుగు, హిందీలోనే కాదు తమిళ్ లో కూడా శ్రీలీల శివ కార్తికేయన్ తో పరాశక్తి సినిమాలో నటిస్తుంది. ఆ సినిమా మీద కూడా ఆడియన్స్ లో మంచి బజ్ ఉంది. తప్పకుండా రాబోతున్న ఈ సినిమాలు శ్రీలీలకు మంచి క్రేజ్ తెచ్చేలా ఉన్నాయి. లో ఉండగా ఇక నెక్స్ట్ సినిమాలు కూడా ఆమె కి హిట్ ఇచ్చి ఎంకరేజ్ చేస్తే తప్పకుండా మళ్లీ శ్రీలీల తిరిగి ఫాంలోకి వచ్చే అవకాశం ఉంటుంది. ఒకటి రెండు ఫ్లాపులు పడితే వెనక్కి తగ్గే టైపు తను కాదని ఇప్పటికే ప్రూవ్ చేసిన శ్రీలీల రాబోతున్న సినిమాలకు ఆమెకు అంత మంచిగా కలిసి రావాలని ఆమె ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.

# జార్జియాలో 'అఖండ 2'..

టాలీవుడ్ సీనియర్ హీరో నందమూరి బాలకృష్ణ, ప్రముఖ దర్శకుడు బోయపాటి శ్రీను కాంబోలో తెరకెక్కుతున్న



తాజా చిత్రం 'అఖండ 2'. 'అఖండ'కు సీక్వెల్ 'అఖండ 2–తాండవం' వస్తున్న విషయం తెలిసిందే. ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇప్పటికే ప్రయాగ్‌రాజ్‌లోని మహాకుంభమేళాలో కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. తాజాగా ఈ సినిమా కీలక షెడ్యూల్ కోసం చిత్రం యూనిట్ జార్జియా వెళ్లింది. అక్కడ సుందరమైన ప్రదేశాలలో సినిమా షూటింగ్ జరగనుంది. ఇందులో భాగంగా బాలయ్యపై భారీ యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణకు మేకర్స్ ప్లాన్ చేసినట్లు సమాచారం. ఈ షెడ్యూల్‌లో విదేశీ ఫైటర్స్ కూడా పాల్గొననున్నారని తెలుస్తోంది. అయితే, జార్జియాలో 'అఖండ 2' షూటింగ్ స్పాట్‌కు సంబంధించిన వీడియో ఒకటి బయటకు రావడంతో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీ ఆచంట నిర్మిస్తున్న ఈ చిత్రానికి తమన్ బాణీలు అందిస్తున్నారు. బాలయ్య సరసన సంయుక్త మీనన్ హీరోయిన్‌గా నటిస్తుండగా... నటుడు ఆది పినిశెట్టి ప్రతినాయకుడి పాత్రలో కనిపించబోతున్నారు. ఈ మూవీని దసరా కానుకగా సెప్టెంబర్ 25న విడుదల చేయనున్నట్లు ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు. కాగా, బాలయ్య, బోయపాటి కాంబోలో 'సింహా','లెజెండ్', 'అఖండ' వంటి హ్యాట్రిక్ హిట్స్ ఉండడంతో 'అఖండ 2'పై భారీ అంచనాలు ఉన్నాయి.